

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ✻✻✻ విజయవాడ సోమవారం 8—2—1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటం 57 సంచిక 304 6 పుటలు 12 పైసలు

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణా స్త్రీల ఆరోగ్యానికు
బాలప్రాశ బిడ్డల టానిక్కు
1898 నుండి ప్రసిద్ధి గాంచినవి
ఆయుర్వేదామృత ప్రైవేటు లిమిటెడ్
100, జి.ఎన్.రోడ్, మదరాసు-17

ఆసుపత్రులు, వైద్య విద్యాభివృద్ధికి అదనంగా ఆర్థిక సహాయం

బ్రహ్మానందరెడ్డి వాగ్దానం

గుంటూరు మెడికల్ కాలేజీ రజతోత్సవాలు ప్రారంభం

టిక్కెట్టు కొనక్కో! లక్షలు పోగొట్టుకొనండి! టిక్కెట్టు కొని పది లక్షలు పుచ్చుకొనండి!"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) గుంటూరు ఫిబ్రవరి 7

సామాన్య ప్రజలకు ఇతోధికంగా వైద్య సదుపాయాలు లభించడానికిగాను ఆసుపత్రులు వైద్య విద్యాభివృద్ధికి ప్రభుత్వం శాయశక్తులా ఆర్థిక సహాయం అందజేయగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం ఇక్కడి గుంటూరు వైద్య కళాశాల రజతోత్సవాలను ప్రారంభిస్తూ హామీ ఇచ్చారు.

వైద్య కళాశాలలో ప్రత్యేక కోర్సులు ఏర్పాటుకు సాధ్యమైనంత సహాయం చేస్తానని ఆయన అన్నారు.

రజతోత్సవ సభకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ శ్రీ కె. రమేష్‌పాయ్ అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సుభద్రాదేవి స్వాగతం చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టరు కె. కోదండరామయ్య కళాశాల ప్రగతిపై నివేదికను సమర్పించారు. రజతోత్సవ కార్యదర్శి డాక్టరు జి. యతిరాజులు రజతోత్సవ నివేదిక చదివారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో రోగులకు విశేషంగా వైద్య సదుపాయాలు కలగాలన్నారు. గుంటూరు వైద్య కళాశాల ప్రాదుర్భావానికి కారకులైన ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు డాక్టరు శ్రీమతి ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి గార్లకు ముఖ్యమంత్రి జోహార్లు అర్పించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా అన్నారు. 25 ఏండ్లలో గుంటూరు వైద్య కళాశాల గణనీయమైన అభివృద్ధి సాధించింది. ఇందుకు బాధ్యులైనవారిని ఈ పండ్రుంతోస్మరించడం సముచితం. వైద్యకళాశాలలు ఆసుపత్రులు ప్రభుత్వానికి భారమైనప్పటికీ ప్రజలందరికి వైద్య సౌకర్యం కల్గించడం ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వానికి ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఆసుపత్రులు మెరుగు పరచడానికి సాధ్యమైన సహాయం చేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నది. వైద్య బడ్జెట్టుకు 25 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాము. అంటూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్యం సరిగా లభించడంలేదు, ప్రజలందరికీ తక్షణం వైద్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం విధి. గుంటూరు జనరల్ ఆసుపత్రి ప్రశంసనీయమైన అభివృద్ధి సాధించింది. ప్రజలకు ఉపశమనం కలిగించవలసిన గురుతర బాధ్యత వైద్యులపైన ఉంది.

జూబ్లీహాలుకు సహాయం

గుంటూరు వైద్య కళాశాలలో జూబ్లీహాలు నిర్మాణం గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి కళాశాలవారు విరాళాలు వసూలు చేస్తే దానికి సమాన మొత్తం ప్రభుత్వం గ్రాంటుగా ఇవ్వగలదని వాగ్దానం చేశారు. ఆ కార్యక్రమం నీడాదిలో పూర్తి కావాలన్నారు.

సాధారణ విద్యా బడ్జెట్టు 35 నుండి 60 కోట్ల రూపాయలు పెరిగిన పురపాలక సంఘాల పాఠశాలలు, ప్రయివేటు కళాశాలల్లోనూ అధ్యాపకులకు సక్రమంగా జీతాలు చెల్లించబడనందుకు ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

గుంటూరు ప్రాంతంలో పరిశ్రమలు

గుంటూరు జిల్లా ప్రగతిని గురించి ప్రస్తావించి గుంటూరు విజయవాడలపంచ్య త్వరలో 10 కోట్ల రూపాయలు వ్యయం అయ్యే టయార్ల ఫ్యాక్టరీ ఏర్పడగలదన్నారు దేశ ఆర్థిక అభివృద్ధియందు ఆంధ్రప్రదేశ్ ప్రముఖ పాత్ర వహించవలసి ఉన్నదని ఆయన వక్కాణించారు.

కళాశాల ఆవరణలో కీర్తిశేషులు శ్రీమతి ఆచంట రుక్మిణమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

ప్రిన్సిపాల్ డాక్టరు కె. కోదండరామయ్య నివేదిక సమర్పిస్తూ ఏడాదికి 100 మంది విద్యార్థులను చేర్చుకోవడానికి రిక్తి యే అధ్యాపక బృందం, సాధన సామగ్రి ఉన్నాయని, కాగా 150 మందిని చేర్చుకుంటున్నామని చెప్పారు. అధ్యాపకులకు పని భారంగా ఉన్నందున పరిశోధన సంతృప్తికరంగా సాగడంలేదన్నారు. రీడర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లను నియమించాలన్నారు. నెయ్యుమంది విద్యార్థులకు ఒకేసారి కర్టిలను నిర్వహించడానికి జూబ్లీహాలు నిర్మించేందుకు ప్రభుత్వం తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేస్తున్న వైద్య, ఆరోగ్య ప్రదర్శనకు రాష్ట్ర అంతరంగికశాఖామంత్రి శ్రీ జలగం వెంగళరావు లాంచనంగా ప్రారంభోత్సవ చేస్తూ కళాశాల సాధించిన ప్రగతిని ప్రశంసించారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రముఖ సినీ నటుడు శ్రీ ఎన్. వి. రంగారావు ప్రారంభోత్సవం చేశారు.

అధ్యక్షుడు డాక్టరు రమేష్‌పాయ్ మాట్లాడుతూ, గుంటూరు వైద్య కళాశాల ఉన్నతస్థితిలో గల వాటిలో ఒకటని వర్ణించారు.

జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి, మూడు ఫ్లంటు డాక్టరు ఎస్. సూర్యనారాయణ, కలెక్టరు, శ్రీ ఎస్. వెంకటరత్నం చేసిన కృషిని డాక్టరు పి. శ్లాఘించారు. డాక్టరు వి. కామేశ్వరరావు వందేశాలు చదివారు. డాక్టరు ఎస్. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

పంజాబు మంత్రి రాజీనామా

భటిండా, ఫిబ్రవరి 7 : పంజాబు పాంథిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ భగత్‌సింగ్, నిన్నను మంత్రి పదవికి రాజీనామా చేసి, భటిండా లోక్‌సభ రిజర్వు సీటునుంచి అకాలీ అభ్యర్థిగా పోటీకి నామినేషన్ దాఖలు చేశారు.

తన రాజీనామాను ఆమోదించడం, ఆమోదించకపోవడమనేది ముఖ్యమంత్రి ప్రకాశ్ సింగ్ బాదల్ చేతిలో ఉందని ఆయన విలేకరులకు చెప్పారు.

విశ్వభారతి విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవం ఈ నెల 2న శాంతినికేతన్‌లో జరిగింది. ఆ విద్యాలయం బాలికలు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి "తిలకం" దిద్దుతున్న దృశ్యం.

ప్రధాని పదవిలో ఇందిరాగాంధి

కేసులు అత్యవసరంగా సుప్రీంకోర్టులో నడే విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : లోక్‌సభకు రద్దు నివ తర్వాత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాని పదవిలో కొనసాగడాన్ని సవాలుచేస్తూ మద్రాసునుంచి వచ్చిన అర్జీ సుప్రీం కోర్టు రాజ్యాంగ వ్యవహారాల పరిశీలక విభాగం నుండు సోమవారం ప్రాథమిక విచారణకు వస్తుంది.

ఈ అర్జీని మద్రాసు హైకోర్టువారు తోసివేశారు. అక్కడనుంచి అప్పీలుగా సుప్రీం కోర్టు విచారణకు ఆ అర్జీ వచ్చింది.

:o:

లాహోర్ సంఘటన: రంగా ఖండన

విజయవాడ, ఫిబ్రవరి 7 : లాహోర్‌లో భారత వైమానికసంస్థ విమానాన్ని తగులబెట్టిన సంఘటనను స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా ఖండించారు. జాతి పరువు ప్రతిష్ఠలు దెబ్బతినడానికి ఇంతకంటే మరేమి ఆక్కర లేదన్నారు.

బారత్‌లోని వైమానికి ప్రభుత్వంపట్ల విదేశాలలో భారత్ ప్రతిష్ఠ దెబ్బతిన్నదన్నారు.

దేశంలో పట్టపైన ప్రజా స్థానిక ప్రభుత్వం ఏర్పడాలన్నారు.

ముగ్గురువ్యోమగాములతో అపోలో 14 సురక్షితంగా భూమికి తిరుగు ప్రయాణం

చంద్రమండలంపై మానవుని తృతీయ స్థయంపరిశోధన విజయవంతంగా పూర్తి

హ్యూస్టన్, (టెక్సాస్ కేంద్రం,) ఫిబ్రవరి 7 : అపోలో—14 చంద్రమండల యాత్ర ముగించుకుని భూమికి తిరుగు ప్రయాణం కట్టింది వ్యోమగాములు ముగ్గురితో ను అపోలో—14 యాత్ర ప్రధానాశాలి "కిట్టీహాక్" చంద్ర శిలను కూడా వదిలి భూమికేసి ప్రయాణం కొనసాగిస్తున్నది.

వ్యోమగాములు అలాన్ షెపర్డ్, స్టువర్ట్ రూసా, ఎడ్గర్‌మిచ్చెలు ముగ్గురుకూడా చంద్ర కక్ష్యను వదలి విజయోత్సాహంతో భూమికి ప్రయాణం సాగిస్తున్నారు. ఈ యాత్ర మూడు రోజులు పడుతుంది.

మంగళవారమువాడు వ్యోమగాములు శాంత మహాసముద్రంలో అవతరిస్తారు.

చంద్రమండల నౌకను ప్రధాన నౌకతో అనుసంధానించిన తరువాత ప్రధాన నౌకలో ప్రవేశించిన అలాన్ షెపర్డ్, ఎడ్గర్‌మిచ్చెల్లు, అపోలో—14 ప్రధాన నౌక చంద్రునికి కుడి వేపుగా వెనుకతట్టు నుంచి వెలుపలికి వస్తున్నప్పుడు చంద్ర కక్ష్యనుంచి లయబరడేటందుకు రాకెట్లను ప్రేల్చారు.

ఆ వెంటనే మేము భూమి దొరికి పడ్డాం అని ఆనందంగా భూతల కేంద్రానికి సందేశం పంపించారు. అంతకు పూర్వం వ్యోమగాములు ముగ్గురూ దూరంలో చివ్వధైవ్వతున్నట్లుగా కనపడులూ ఉన్న చంద్రమండలాన్ని పిటోలు తీశారు.

చంద్ర నౌకతో పని అయిపోయిన తరువాత దానిని విడదీసి చంద్రమండలం పైకి వదిలివేశారు. ఈ చంద్ర నౌక అంటారిస్ చంద్రోపరితలంపై దభాలున పడి పగిలిపోయే రీతి వదలిపెట్టారు. ఈ నౌక పడినందువల్ల చంద్రునిపై కలిగిన కంపన్ని కొలిచేందుకు లోగడ చంద్రునిపై దిగిన అపోలో—12, ఫుడు చంద్రునిపై విజయం చేసిన అపోలో—14 కూడా యంత్ర పరికరాలను వదిలివచ్చాయి. చంద్రమండల కంపం కొలిచే యీ యంత్ర సాధనాలు అంటారిస్ నౌక పడినవడాన్ని, దాని అదురుకు ఆత్మన్నమైన కంపనలనుకూడా చక్కగా కొలిచాయి.

భూమికి తిరుగు ప్రయాణం ప్రారంభించిన చంద్రగాములను నేడు తొలుత రగా నిద్రకు ఉపక్రమించమని, పుష్కలమైన విశ్రాంతి తీసుకొనమని ఆదేశాలు అందాయి.

రెండు 'నౌకల' అనుసంధానం

చిన్న చంద్రనౌక అంటారిస్ రాకెట్లను ప్రేల్చుకుని చంద్రోపరితలంపై నుంచి లేచి చంద్రమండల కక్ష్యలో ప్రవేశించింది. కక్ష్యలో ప్రవేశించగానే కిట్టీహాక్‌ను అంటారిస్ వెనుకనుండి ప్రధాన నౌకలో రూసా చంద్ర నౌకలో షెపర్డ్, మిచ్చెల్‌లు ఒకర్ని ఒకరు కలుసుకొనేటందుకు తహతహలాడి ప్రయత్నాలు ప్రారంభమైనాయి. రూసాతో పాటు వురికి 33 పుర గంటల ఎడబాటు ఏర్పడింది.

గత రాత్రి భారత కాలమాన ప్రకారం రెండు గంటల 5 నిముషాలకు చంద్ర నౌక ప్రధాన నౌకతో అనుసంధానింపబడ్డది.

అమ్మయ్య! ప్రమాదమంతా ఎప్పుడు అనందంగా ఉన్నది అని భూతల కేంద్రం వ్యోమగాములకు సందేశం పంపింది.

చంద్రనౌక ప్రధాన నౌకతో అనుసంధానం తుందాకోవిదయినాయిన్నుంచి తొలగిపోతు తూంటే అన్న ఆందోళన తొలగిపోవటంతో అంతరిక్ష యాత్రికులు, భూతల శాస్త్రవేత్తలుకూడా హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశారు.

చంద్ర నౌక ప్రధాన నౌకతో అనుసంధానం కావడం కేవలం ఆరు ప్రయత్నాలలోనే సాధ్యమైంది, ఇది విశేషం.

అంటారిస్‌కు పిడ్కోలు

అంటారిస్‌ను చంద్రునిపైకి వదలి పేయటం అనుకున్న ప్రకారం జరిగింది. మేం అంటారిస్‌కు పిడ్కోలు చెబుతున్నాము అని రూసా ప్రకటించాడు. అయితే అంతకు మునుపు వ్యోమగాములు భువురుకూడా చంద్ర నౌకలో తాము అదివరకు చేర్చిన అమూల్యమైన రాళ్ళను, ఇతర పదార్థాలను కిట్టిహాక్‌లోకి చేర్చటం అతి ప్రయాసకు లోనైనా విజయవంతంగా చేశారు. రెండు నౌకల మధ్య గల సన్నని గొట్టం మార్గం గుండా వీరు తమ వస్తువులన్నీ అపోలో—14 ప్రధాన నౌకలోకి తీర్చారు. చంద్రునిపై వారు తీసిన ఫిలిం చుట్టలను వారు చాలా భద్రంగా ఉంచారు.

తరువాత అంటారిస్ చంద్రునిపై పడిపోయింది. ఈ చంద్ర నౌక చంద్రునిపై పడ్డ చోటుకి 32 మైళ్ల దూరంలోనే వ్యోమగాములు ఏర్పాటు చేసిన ప్రకంపన కొలమాన యంత్రాలున్నాయి. సుమారు 65 మైళ్ల దూరంలో లోగడ 1969లో అపోలో—12 వదలిపెట్టిన యంత్రాలు ఉన్నాయి. అవికూడా [illegible] రికార్డు చేశాయి. అంటారిస్ చంద్రునిపైకి గురుత్వ 3700 మైళ్ల దూరం ప్రయాణం చేస్తూ పడిపోయింది. శాస్త్రజ్ఞులు అంచనా. అది పడ్డప్పుడు దాని బరువు 10 వేల పౌండులున్నదని అంచనా అనగా 4464 కిలోగ్రాములు.

ఈ చంద్ర నౌక పడ్డ అదురుకు అక్కడ 65 నుంచి 70 అడుగుల పొడవు 7 అడుగుల వెడల్పు గల గొయ్యి ఏర్పడి ఉంటుందని కూడా అంచనా కట్టారు.

చంద్రనౌకను వదిలివేయటం నిన్నటి నేటి వరకు 6 గంటల 10 నిముషాలకి జరిగింది.

తూర్పు పాక్ సరిహద్దులో సేనల సమీకరణ

కృష్ణనగర్, ఫిబ్రవరి 7: తూర్పు పాకిస్తాన్ లోని కుష్టియా జిల్లాలో మెహర్‌పూర్ - అంబాగిర్ ప్రాంతంలో సరిహద్దులను పటిష్టం చేయడానికి పాకిస్తాన్ సైనాలను సమీకరిస్తున్నట్లు నేడిక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

పాకిస్తాన్ సైనికులు అధునిక ఆయుధాలతో ఇన్వాసనీ, దీనికి మద్దతుగా అనేక వాహనాలలో ఆ ప్రాంతానికి సామగ్రులు వచ్చాయనీ యీ వార్తలను బట్టి తెలుస్తోంది.

ఈ సైనికులు సరిహద్దులను పరిశీలిస్తున్నట్లు సరిహద్దు భద్రతాదళం అధికారి ఒకరు చెప్పారు.

భారతీయ పౌరులపై పాక్ కాల్పులు: ఒకని మృతి

కలకత్తా, ఫిబ్రవరి 7 : భారత పాకిస్తాన్ సరిహద్దు జిల్లాల ప్రాంతంలో చేరలుపట్టుకోడానికి వెళ్లిన పౌరులలో ఒకరు పాకిస్తాని కాల్పులకు గురియై మరణించారు.

డెబోట్టా సరిహద్దు చౌకీ ప్రాంతంలో సాయుధులైనవారు పలువురు భారతీయ పౌరులపై విచ్చలవిడిగా కాల్పులు జరిపారని భద్రతా దళాల ద్వారా తెలియవచ్చింది. కాల్పులకు గురయ్యారు వారిలో ఒక పౌరుడు. తీవ్రమైన గాయాల కారణంగా ఆసుపత్రిలో మరణించాడు.

విశాఖ సీటుకు నామినేషన్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7 : శ్రీ ఎన్. టి. ఆర్ తెలుగు విశాఖ లోక్‌సభ సీటుకు పోటీ చేయడానికి అభ్యర్థిత్వం దాఖలు చేశారు.

ఆంతకు ముందు ఇదే సీటుకు ప్రజాపార్టీ అభ్యర్థిగా కొత్త కాంగ్రెస్ మద్దతుతో శ్రీ శ్రీపాద విశ్వనాథం, శాసన సభ్యులు శ్రీ పి. వి. జి. రాజు కూడా అభ్యర్థి పత్రాలు దాఖలు చేశారు.

నిరవధిక సమ్మెకు అధ్యాపకుల ఆయత్తం

10వ తేదీలోగా బకాయి జీతాలు కోరుతూ అనుబంధ కళాశాలల కౌన్సిల్ తీర్మానం

విజయవాడ, ఫిబ్రవరి 7: అనుబంధ కళాశాలలోని అధ్యాపకులకు ప్రభుత్వమే సరాసరి జీతాలు చెల్లించాలని, వెన్వెంటనే అధ్యాపకులకు బకాయిలుచెల్లించే నిమిత్తం గ్రాంటు విడుదల చేయాలని నేడిక్కడ భావనారాయణ కళాశాలలో సమావేశమైన అనుబంధ కళాశాల అధ్యాపక సంఘం సెంట్రల్ కమ్యూనిటీ విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం వెంటనే ఈ చర్య గైకొనకపోతే ఫిబ్రవరి 10 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధికంగా సమ్మె చేయాలని ఈ సమావేశం తీర్మానించింది.

తీర్మానాన్ని కళాశాలల అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మాణిక్యరావు ప్రతిపాదించారు.

అధ్యాపకులకు గ్రాంటు విడుదల చేయడంలో ప్రభుత్వం ఆసుపరిస్తున్న నిర్లక్ష్యపు వైఖరి పట్ల సమావేశం నిరసన వ్యక్తం చేసింది.

జీతాలు అందని ఫలితంగా అధ్యాపకులు సమ్మె చేయడం వల్ల, అవసరమైతే పరీక్షలు, వాయిదా వేయాలని కూడా సమావేశం కోరింది.

సమావేశానికి అమరావతి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సంఘం అధ్యక్షులు శ్రీ జి. సి. రామేశం అధ్యక్షత వహించారు.

అమరావతి కళాశాలలో అధ్యాపకులకు 3 నెలల నుండి జీతాలు ఇవ్వక పోవడం వల్ల 10వ తేదీ నుండి సమ్మె చేయనున్నట్లు నోటీసు ఇచ్చారని శ్రీ రామేశం చెప్పడించారు.

సభారంభంలో శ్రీ జి. సి. కృష్ణమూర్తి, శ్రీ ఎన్. ఎల్. నరసింహం మృతి పట్ల సమావేశం సంతాపం వ్యక్తం చేసింది.

ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సంఘం అధ్యక్షుడు శ్రీ జయశంకర్ ప్రసంగిస్తూ, రాష్ట్రం మంతటికీ ఒకే అధ్యాపక సంఘం ఏర్పాటు చేయాలని తమ్మాలంగా మనిత శక్తియుక్తులతో అధ్యాపకులు పోరాటం సాగించవచ్చునని సూచించారు. అనుబంధ కళాశాలల అధ్యాపకుల సమ్మెకు సంపూర్ణ మైన అండదండలు ఉండగలవని ఆయన హామీ ఇచ్చారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ మద్దిన గిరిధరరావు ప్రసంగిస్తూ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఇంటి నుండు ధర్నా జరపాలని అన్నారు.

(మిగతా 3 పేజీలో)

రాష్ట్రంలోని గ్రామాలకు మంచినీటి సరఫరా దశలవారీ కార్యక్రమం: ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7 : రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు లక్షిత మంచినీటి గొట్టాల ద్వారా సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ కార్యక్రమం దశలవారీగా నిర్వహిస్తారు. వచ్చే సంవత్సరం మూడు కోట్ల రూపాయల వ్యయంతో 300 గ్రామాలకు మంచినీటి సౌకర్యం సమకూర్చే కార్యక్రమాన్ని చేబూనుతారు.

సంచాయితీరాజ్ సిస్ ఇంజనీరు శ్రీ టి. ఎస్. స్వామి ఒక ఇంటర్వ్యూలో ఈ విషయం తెలియజేశారు.

రాష్ట్రంలో 42 వేల గ్రామాలు, టిబార్లు ఉన్నాయని, వాటిలో సుమారు భాగంకు లక్షిత మంచినీటి సౌకర్యం లేదని అన్నారు.

బీదతీమా సంస్థ బుణ సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. వచ్చే సంవత్సరం వారు బుణం యిస్తున్నారు. మంచి నీటి సరఫరా పథకం అమలుకోసం జీవితబీమాసంస్థ యిచ్చేబుణానికి సరిసమాన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటుగా యిస్తుంది.

ప్రతి గ్రామానికి అన్ని రూపాయలు వ్యయమవుతుందన్నారు.

కాకినాడలో ఇంజనీరింగ్ విద్యార్థుల సమ్మె: నిరుద్యోగానికి నిరసనగా

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, ఫిబ్రవరి 7 : కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నిన్న, నేడు సమ్మె చేశారు. మెయిన్ రోడ్డువెంట ఊరేగింపు సాగించారు. ఇంజనీర్లు నిరుద్యోగానికి నిరసనగా ఈ ఊరేగింపు జరిగింది. డిగ్రీదారులకు నిరుద్యోగభృతి కావాలని, జూనియర్ ఇంజనీర్లకు గజిటెడ్ హోదా కావాలని కోరుతున్నారు. రేపు పార్టీలు అరువవలసిందిగా వర్తకులకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రపత్రిక
"విరోధకృత్" నామ సంవత్సర పంచాంగం
క్రొత్త సంవత్సరంలో ఉగాది పండుగకు ప్రతి యింటికీ పంచాంగము అవసరముంటుంది. చాలా కాలంగా ఆంధ్రపత్రిక పంచాంగము ప్రఖ్యాతి చెందియున్నది.
మా "విరోధకృత్" నామ సంవత్సర పంచాంగము త్వరలో వెలువడనున్నది. మీ ప్రతిని మా స్టాల్ ఏజెంటు వద్ద వెంటనే రిజర్వు చేసుకొన కోరుచున్నాము.
వెల: 0-75 పైసలు
పోస్టులో సంపుటకు రూ. 1-50
వివరములకు:—
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

"పచ్చగడ్డి కోసేటి పడుచు పిల్లా
నీ పైటకొంగు జారిందే గడుసుపిల్లా"
ఏనోటవిన్నా ఈమాటే
జగపతి ఆర్ట్ పిక్చర్స్
దసరాబుల్లోడు
(పూర్తిదంగుల చిత్రం)
చూడండి!
నిర్మాత-దర్శకుడు: వి.బి.రాజేంద్రప్రసాద్

మూలశంకకు
త్వరగా
సమర్థమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరమ్మలేదు!
DOL-327.TEL

RAJASTHAN STATE LOTTERIES

లోజువారి డ్రా ఫలితములు :

డ్రా తేది 5—2—1971

రు. 1000 లు ప్రైజు పొందిన నెంబరు : 896860.

రు. 500 లు ప్రైజు పొందిన నాలుగు నెంబర్లు :

బి. 069292 డి. 349789
సి. 099344 ఇ. 037649

ఇతర సీరీస్‌లో గల పై నెంబర్లకు ఒకటికి రు. 50 వంతున 20 కన్‌సోలేషన్ ప్రైజులు డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్‌లాటరీస్, రాజస్థాన్ జైపూరు.

ఆంధ్రా యూనివర్శిటీ - ప్రకటన

Endt No. B. III (Sup)/726/71 Dated 28—1—71

ఈ క్రింద తెలియు పరచిన పరీక్షలు వాటికెదురుగా తెలిసిన తేదీలలో ప్రారంభ మగునని తెలియపరచడమయినది:—

ఈ పరీక్షలకు హాజరగుటకు దరఖాస్తు చేసిన అభ్యర్థులందరూ పరీక్షల ప్రారంభమునకు మూడు రోజులు ముందుగా ఆయా పరీక్షా కేంద్రములకు వెళ్లి, ఆయా కేంద్రముల చీఫ్ సూపరింటెండెంట్లనుండి స్వయంగా హాల్ టిక్కెట్లను తగిన ఐడెంటిఫికేషన్ చూపి తీసుకొనవలయును.

ఎం. ఏ. ప్రీవియస్ మరియు ఎం. కామ్. [ప్రిలిమినరీ] .... 10 మే, 1971.
ఎం. ఏ. మరియు ఎం. కామ్ ఫైనల్ .... 26 ఏప్రిల్ 1971.

GREAT HANDLOOMS, MILL TEXTILES
READY MADES
EXHIBITION & SALES

గొప్ప వస్త్ర ప్రదర్శనము

తిరుపతి తిరుమల దేవస్థానం అసోసియేషన్ హాలులో స్టేట్ బ్యాంకు సమీపం 3—2—71 నుండి వివిధములైన చేనేత వస్త్రములును నవీన రెడీమేడు దుస్తులు పెరిలిన్, టెరికాట్టన్, చీరలు, బజారు వెలకంటె తక్కువగా నిక్రయించబడును. త్వరపడండి! ఈ అవకాశమును జారవిడవకండి. ప్రదర్శనము కాలం ఉ॥ 10.30 నుండి 1.30 సా॥ 3.30 నుండి 8.30వరకు ఆదివారములోను ఉండును

FOOD CORPORATION OF INDIA

నెల్లూరు (ఆంధ్రప్రదేశ్) వద్ద సుమారు రు. 39,200 లు అంచనా ఖర్చుతో 120 టన్నుల కెపాసిటీ గల సర్వీస్ సిలో, సోర్స్ డంప్ సిట్ మరియు డంప్‌సిట్‌కు కవర్ షెడ్ల నిర్మాణమునకు సీ పీ డబ్ల్యు డి / ఎం ఇ ఎస్ / రాష్ట్ర పీడబ్ల్యు డి / రైల్వేస్ నందు గుర్తింపబడిన (తగినతరగతిలోగల) కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు డాకుమెంట్లు మరియు మరియు పూర్తి వివరములకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీసు, 10—2—2 సి. సి. గార్డెన్, హైదరాబాదు—4 వద్ద రూ. 15 లకు (తిరిగి ఇవ్వరు) 22—2—1971 వరకు ఉదయం 10 గంటలనుండి సా. 5 గంటల లోపు వెళ్లి పొందవచ్చును.

టెండరు అంచనా విలువలో 2½ శాతమును, ధరావతుగా డిమాండు డ్రాఫ్టు రీజర్వు బ్యాంక్ గ్యారంటీ చేసిన షెడ్యూలు బ్యాంకునుండి డిపాజిట్ అట్‌కాల్ రసీదునుగాని, రీజినల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాదువారి పేరున డ్రా చేసిన బేరర్‌చెకునుగాని జతపరచి సంపవలెను. ధరావతు జతపరచని టెండర్లు నిరాకరించబడును.

టెండర్లు సీలు వేసిన కవర్లలో 24 ఫిబ్రవరి 1971, తేది సా. 3 గంటలలోపు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌వారికి అందవలెను. వాటిని అదే రోజు సాయంత్రం 3—15 గంటలకు తెరిచెదరు.

భారత తంతి తపాల శాఖ
ఆంధ్ర సర్కిల్

టెలికమ్యూనికేషన్స్ అకౌంట్సులో టైపిస్టులు గుమాస్తాల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం రు 110—4—150—5—175—ఇబి—6—205—ఇబి—7—240 మరియు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు అనుమతించు సాధారణ విలువెన్సులు.

2. ఖాళీలు:—రిజర్వుకానివి 2. షెడ్యూలు తెగలకు : 1. మొత్తం: 3.

3. అభ్యర్థులు ఆంధ్రసర్కిల్‌లో గల ఇంజనీరింగ్ డివిజన్లలో విచ్చటికైనను పనిచేయుటకు, పదతుకు లోబడి యుండవలెను.

4. వయస్సు:—1 జూలై 1970 తేదికి 18 సంవత్సరములు పూర్తియై 23 సంవత్సరములు మించరాదు. గరిష్ఠ వయోపరిమితిలో షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలకు చెందిన అభ్యర్థులకు, మాజీ సైనిక సిబ్బందికి, వృత్తి లోనయిన స్వర్గీకారులకు, పరియోగ గణభాస్తులతో సరఫరాచేయు అభ్యర్థులకు సూచనలలో తెలియపర్చిన మరికొన్ని వర్గములవారికి నిబంధనల మేరకు సడలింపబడును.

5. అర్హతలు:—అభ్యర్థులు మెట్రిక్యులేషన్ లేక సమాన అర్హత గల పరీక్షను ఏ రాష్ట్రములోనుండగని ఒక యూనివర్శిటీ లేక బోర్డు నిర్వహించగా ఉత్తీర్ణులై యుండవలెను. ఎస్. ఎస్. సి. లో ఉత్తీర్ణత కూడా ఈ ఉద్యోగమునకు పరిగణనకు తీసుకోవేదు కాని పాయింట్ సెకండరీ సర్టిఫికేట్స్ స్కూల్సు నందలి XI వ తరగతి ఉత్తీర్ణతను అంగీకరించరు. అట్లాగే అభ్యర్థులను మెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్షలోను లేక ఎస్. ఎస్. సి. లో వారు పొందిన మార్కులకు, పెచ్చు అర్హతలకు, క్రీడలకు ఇచ్చు బోనసు మార్కులు కలుపగా వచ్చు మొత్తం మార్కుల ననుసరించి నిర్ణయ చేయుదురు.

6. అభ్యర్థులతో విట్టి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు. నిర్ణయించిన అభ్యర్థులకు మాత్రము ఫారములు తలయు బెయుదురు.

7. దరఖాస్తు ఫారములు హైదరాబాద్ జి పీ ఓ నుండి మరియు ఆంధ్ర సర్కిల్‌లో గల అన్ని ప్రధాన తపాల కార్యాలయములు నుండి 2 మార్చి 1971 వరకు ఉచితముగా పొందవచ్చును. పోస్టు ద్వారా దరఖాస్తులను సరఫరా చేయరు.

8. పూర్తి చేసిన దరఖాస్తులను అనగమైన డాకుమెంట్లతో సహా సరాసరిగాని లేదా సమీప ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజుల ద్వారాగాని లేదా ప్రభుత్వ సర్వీసులో అభ్యర్థులైన తమ శాఖాధికారి ద్వారా ఈ కార్యాలయములకు 6 మార్చి 1971 తేదీ లోగా అందునట్లు పంపవలెను. పైన్న చెయాబడిన లేదా వేతితో వ్రాసిన పూర్తి స్కేల్ పైన ఈ దరఖాస్తులను కూడ అంగీకరించెదరు. దరఖాస్తుతో కాకుండ విడిగా పంపినచో డాకుమెంట్లను అంగీకరించరు. సక్రమముగా లేని దరఖాస్తులను మరియు గడువు తేదీకి తర్వాత చేరు దరఖాస్తులను నిరాకరించెదరు.

9. లోగడ జరిగిన రిక్రూట్‌మెంటులో ఒక్కొక్క వర్గములకు చెందిన అభ్యర్థులు పొందిన కనిష్ఠ శాతం మార్కులు దరఖాస్తుదార్ల నిరుకనిమిత్తము ఈ క్రింద యివ్వబడినది.

రిజర్వు కాని వర్గములు	.....	76.8%
షెడ్యూలు కులములు	.....	72.6%
షెడ్యూలు తెగలు.	.....	67.9%
మాజీసైనిక సిబ్బంది	.....	52.8%

పోస్ట్ మాస్టర్ జనరల్
ఆంధ్ర సర్కిల్,
హైదరాబాద్—1.

DAVP 710(707)70.

విజయవాడలో మంచినీటి సరఫరా
మున్సిపల్ కౌన్సిలు ఆందోళన: మెరుగుపర్చటానికి రు. 45 వేలు మంజూరు

విజయవాడ, ఫిబ్రవరి 7 : విజయవాడ పట్టణంలో మంచినీటిసరఫరా పరిస్థితి మెరుగు చేయటానికి 45 వేల రూపాయలు మంజూరు చేస్తూ నిన్న జరిగిన పురపాలకసంఘ అవసర సమావేశంలో నిక్రీనంగా తీర్మానింపబడింది.

డి. 24—4—70న కవున్సిలు మంజూరు చేసిన 30 వేల రూపాయలు కాక ఇప్పుడు అదనంగా మరో 15 వేల రూపాయలు మంజూరు చేశారు. అతి క్లిష్టమైన ఇటువంటి పరిస్థితులలో మున్సిపల్ ఇంజనీయరు సెలవులో ఉన్నందున అదనంగా ప్రజారోగ్య శాఖ అసిస్టెంట్ ఇంజనీయరు (మెకానికల్) ను 6 నెలలపాటు యీ పురపాలకసంఘానికి డేటాయించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని శ్రీ కాటంగడ్డ రాజగోపాలరావు బలపరిచారు.

విజయవాడ పురపాలకసంఘ ఆర్థిక దుస్థితిని చర్చించి మెరుగుపరచడానికి మార్గాన్ని అన్వేషించడానికి నిన్న పురపాలకసంఘ అవసర సమావేశం జరిగింది. మొదట్లో యీ విషయాన్ని చర్చించటానికి 8— 1వ అవసరసమావేశం జరిగి నిన్నటికి వాయిదాపడింది.

ఇంటి పన్నులు రివైజు చేయక ముందున్న రేటు ప్రకారము ఇంటిపన్ను వసూలు చేసుకోవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు పంపినందువల్ల, బకాయిలతోపాటు ప్రస్తుత పన్నుకూడా వసూలు చేస్తే పరిస్థితి కొంత మెరుగుపడగలదు కాబట్టి ఈ విషయాన్ని చర్చించడానికి మార్చి నెలకు సమావేశం వాయిదా వేస్తూ తీర్మానించారు.

సభ్యులందరి అంగీకారం మీద అత్యంత అవశ్యకమైన నీటి సమస్య విషయం యీ సమావేశంలో చర్చించారు.

శ్రీయుతులు డాక్టర్ జె. శంకర్, కాటగడ్డ రాజగోపాలరావు, బసవా అప్పలస్వామి, పి. కృష్ణారావు, పిఎంపురం కృష్ణమూర్తి, దుర్గారావు, పేటెట్ రాజా, ఎల్లారావు, సంపరతాతబ్బాయి, పోతిన చిన్న, జగ్గారావు, అంగా అప్పారావు, ప్రభుత్వం నీటిసరఫరా విధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

ప్రజారోగ్యశాఖ ఇంజనీయరు అదనపు మునిసిపల్ ఇంజనీయరు యీ సందర్భములో ప్రసంగిస్తూ నీటి ఉత్పత్తి తగ్గిందన్నారు. రోజుకు 90 లక్షల గాలన్లు ఉత్పత్తి చేయవలసి ఉండగా ఇప్పుడు 54 లక్షలు మాత్రమే ఉత్పత్తి అవుతోందన్నారు. రోజుకు 50 లక్షల గాలన్ల నీరు ఉత్పత్తి కావలసిన ప్లాంటు ద్వారా ఇప్పుడు 40 లక్షలు మాత్రమే ఉత్పత్తి అవుతోందని, పుష్కరంఘాటు నుండి 18 లక్షల గాలన్ల నీరు ఉత్పత్తి కావలసి ఉండగా ఇప్పుడు 8 లక్షలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయన్నారు. ఇందుకు కారణం 15 పంపు సెట్టులు చెడిపోయి ఉన్నాయన్నారు. వాటిని బాగు చేయడానికి మొత్తం 45 వేల రూపాయలు కావాల్సి వుందని వివరించారు. 45 వేల రూపాయల ఖర్చుతో నీటి ఉత్పత్తి మళ్లీ 90 లక్షల గాలన్ల స్థితి చేరుకోగలదన్నారు.

సమావేశానికి చేర్మెన్ డా. జి. పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

'దుండగులను అప్పగించే ప్రశ్న లేదు:' పాక్ స్పష్టీకరణ

కరాచి, ఫిబ్రవరి 7 : ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థకు చెందిన బోయింగ్ ఫ్రెండ్‌షిప్ విమానాన్ని గత జనవరి 30వ తేదీన శ్రీనగర్ నుంచి లాహోర్‌కు మళ్లించిన ఇద్దరు కాశ్మీరీ దుండగులను తనకు అప్పగించాలని భారత్ చేసిన అభ్యర్థనను పాకిస్తాన్ ప్రభుత్వం తిరస్కరించింది.

పాకిస్తాన్ ప్రభుత్వ సమాధానం గల అధికార పత్రాన్ని నిన్న ఇస్లామాబాద్‌లో భారత హైకమిషనర్‌కు అందజేశారు.

విమానం మళ్లింపుదారులు వినాదగ్రస్తమైన ప్రాంతానికి (కాశ్మీర్) చెందినవారని, వారు భారత జాతీయులు కారని అందుచే వారిని భారత ప్రభుత్వానికి అప్పగించే ప్రశ్న ఉదయించదని పాక్ ప్రభుత్వం తన సమాధానంలో పేర్కొన్నది.

ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషనర్‌ను పాక్ విదేశాంగకార్యాలయానికి నేడుపిలిపించారు.

ముఖ్యమంత్రి ప్రగల్భాలు
టి. వి. ఎస్. విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 7 : ఆంధ్రలో లోక్‌సభ ఎన్నికలలో అన్ని స్థానాలు అధికార కాంగ్రెసు సాధించుకోగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పిన ఇక్కడ బహిరంగసభలో చేసిన ప్రసంగంపై శాసన సభలో సంస్థా కాంగ్రెసుపార్టి నాయకులు డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు వ్యాఖ్యానిస్తూ అటంతా కేవలం ఊహాగానం మాత్రమేనని ప్రజలలో రోజు రోజుకు ప్రబలిపోతున్న అసంతృప్తికి ఆందోళన చెందుతున్న తమ పార్టీ అనుయాయులను ఉత్సాహపరచడానికి మాత్రమే అన్నారు.

డాక్టర్ చలపతిరావు తమ ప్రకటనలో రేపు తేది ఇక్కడ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన చలసిన సభలో ముఖ్యమంత్రి ఆంధ్రలో అన్ని లోక్‌సభ స్థానాలు అధికార కాంగ్రెసు గెల్చుకోగలదని ప్రకటించారు. అది కేవలం ఊహాగానం మాత్రమే. రోజు రోజుకు అసంతృప్తి పెరిగిపోతున్న తమ పార్టీ అనుయాయులకుఉత్సాహపరచడానికిమాత్రమే.

తన విశ్వవిద్యాలయానికి రావలసిన గ్రాంట్లను తెచ్చుకోవ గానికి ఒక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు నిరాహారదీక్ష నిర్వహించవలసిన సంఘటన చరిత్రలో ఎప్పుడయినా విన్నామా? ఎప్పుడయినా ఇన్ని కళాశాలలు అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేక మూతపడే స్థితిలో ఉన్నాయా ? ఇన్ని మున్సిపాలిటీలు తమ సిబ్బంది జీతాలు ఇవ్వలేకుండా ఇప్పటిలాగా ఎప్పుడూ లేవు. విద్యావంతులలో ఇంతటి నిరుద్యోగం ఇదివరకెప్పుడు లేదు. అధిక ధరలతో మధ్యతరగతి ప్రజలు ఇంతగా మరెప్పుడూ సతమతం కాలేదు.

ఎవరి పరిస్థితి మెరుగుపరచ గానికి రాబోవు ఎన్నికలలో ప్రజల నిర్ణయం కావాలని భారత ప్రధాని కోరుతున్నదో అట్టి పేద ప్రజలుకూడా వారికేమి ప్రయోజనం కలగనందున ఆశాభంగం చెంది నిరాశనిస్పృహలకు లోనైనారు.

ఇట్టి పరిస్థితులలో సంస్థా కాంగ్రెస్, ఆ కాంగ్రెసుతో సంబంధం పెట్టుకున్న ఇతర ప్రజాస్వామి భాగస్వాములను యథాతథవాదులని, అభివృద్ధి నిరోధకులని విమర్శించటం కేవలం తమ దివాలాకోరు విధానాన్ని కప్పిపుచ్చుకొని ప్రజలను మోసగించటం మాత్రమే అన్నారు.

నరసాపురంలో గట్టి పోటికి సంస్థా కాంగ్రెసు ఫంట్ కృషి

నరసాపురం, ఫిబ్రవరి 7 : పార్లమెంటరీ స్థానానికి నరసాపురంనుంచి కొత్త కాంగ్రెసు, సంస్థా కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు మొన్నటివరకు ప్రచారం చేస్తూనే ఉన్నాయి.

కొత్త కాంగ్రెసుకు శ్రీ ఎం. టి. రాజు, సంస్థా కాంగ్రెసుకు శ్రీమతి అమ్మన్న రాజా మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ జద్ది రాజారావు ఆయా పార్టీల అభ్యర్థులుగా నిర్ణయించబడినారు. కాని ఈ నియోజక వర్గంలో కాంటాంతరాలవల్ల శ్రీమతి అమ్మన్న రాజా పోటీచేయరని నిరవించారు.

వ్యక్తిత్వపార్టీ, సంస్థా కాంగ్రెసు తరిపున ఇండిపెండెంట్‌గా రాజకీయ చరిత్ర కలిగిన అభ్యర్థిని పోటీ పెట్టాలని తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎం. టి. రాజు స్థానిక నాయకులను న్యాయవాదులను కలుసుకుని పరిచయం చేసుకుంటున్నారు.

మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ రామంపూడి ప్రచారం చేసుకుంటున్నారు.

కొత్త కాంగ్రెసు పీ పీ. సీ. అధ్యక్షుడు, స్థానిక నైజింగ్ కార్యదర్శి శ్రీ పరకాల శేషావతారం పురపాలక చైర్మెన్, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు, స్థానిక ప్రముఖులను వెడిక్కడ సమావేశపరచి ఎన్నికల కార్యక్రమం చర్చించారు.

నిన్న ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిగింది. (స్వ.వి.)

—:o:—

వరంగల్ నుంచి ఉగ్రవాది టి శంకరరావు తరపున నామినేషన్ దాఖలు

హైదరాబాదు, ఫిబ్రవరి 7 : జైలులో ఉన్న శ్రీ సి.హెచ్. శంకరరావు వరంగల్ పార్లమెంటరీ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఈయన తరపున నామినేషన్ పత్రాలు దాఖలు అయ్యాయి.

ఉగ్రవాద నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డితో పాటు కొంతకాలంక్రితం మద్రాసులో శ్రీ శంకరరావును అరెస్టు చేశారు.

వరంగల్ స్థానానికి కొత్తకాంగ్రెసు తరపున శాసన సభ్యుడు శ్రీ కె. సుదర్శనరెడ్డి, జనసంఘం తరపున శ్రీ బి. సదాశివరావు, శాసన సభ్యుడు శ్రీ టి. లక్ష్మారెడ్డి (ఇండి), కూడా నామినేషన్‌లు దాఖలు చేశారు.

కడప స్థానానికి శ్రీ వై. ఈశ్వరరెడ్డి (మి.క) శ్రీ టి. కోదండరామయ్య (ఇం) నామినేషన్‌లు దాఖలు చేశారు.

బాలాజీస్వామి ఆధ్వర్యంలో ధర్మోపన్యాసాలు

విజయవాడ, ఫిబ్రవరి 7 : సాధారణ నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పంచమి సోమవారం (1—3—71) ఉదయం 7.38 గంటలకు శ్రీ శృంగేరి శారదాపీఠం వారి ఆధ్వర్యంలో ఇక్కడ 1 వ టవునులో శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయానికి పోవు రోడ్డులోని వడ్డమన్నాటివారి సత్రంలో ధర్మంగా ఉపనయనాలు జరుగుతాయి.

డబ్బు లేని కారణంగా అనేకులు తమ పిల్లలకు ఉపనయనం చేయలేకపోతున్నారన్న విషయం గ్రహించి శ్రీ శ్రీ బాలాజీ స్వామివారు అపేక్షితులైన వారందరికి ఉపనయనం చేయించడానికి పూనుకున్నారు.

ఉపనయనాలు చేసుకోదలచినవారు ఈ నెల 15వ తేదీలోగా ఇక్కడ సత్యనారాయణపురం, శివరావు పేటలోని శ్రీనివాస నిలయంలో శ్రీ శ్రీ శ్రీ బాలాజీస్వామివారికి తెలియజేయవలసిందిగా భక్తి మండలివారు విజ్ఞప్తి చేస్తున్నారు.

మార్చి 5న పబ్లిక్ సెలవు
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 7 : లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా వచ్చేమార్చి 5వ తేదిని రాష్ట్రంలో పబ్లిక్ సెలవు దినంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు మార్చి 5వ సాధారణ సెలవు వస్తాయని కూడా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రకటనలో తెలియ జేసింది.

ఫెరో అలాయిస్ & వాన్ ఫెరస్ అలాయిస్

ఫెరో మొలిబ్డినమ్, ఫెరో వనాడియం, కాల్షియం సిలిసైడ్, ఫెరోనికెల్. నిక్కెల్ స్క్రాప్, ఫెరోటంగ్‌స్టన్, ఫెరో క్రోమియం & లోకార్బన్, ఫెరోసిలికాన్, సిలికాన్ కాల్షియం మెగ్నీషియం, ఫెరో సెనర్స్, క్రోమియం మాంగనీస్, సిలికాన్, మెగ్నీషియం మెటల్స్ ముద్దలు మరియు పొడిరూపంలో మార్కెట్స్ వద్ద అభించును. వివరములకు వ్రాయగోరుడి నుండి.

రాయల్ మినరల్స్ & మెటల్స్
రాయల్ బిల్డింగ్
కాదియూకుయి రోడ్, అహ్మదాబాద్,
టి.ఎస్. 20823
బాంబే ఆఫీస్: ఫోన్: 372750.

పి.డబ్లు.డి. విశాఖపట్నం నోటీసు

భారత పౌర స్టేట్ అండ్ వైజ్ఞ్ ఓమెన్ కు విశాఖపట్నం వద్ద నివాస భవనములు నిర్మించుటకు— 1వ దశ నెల్ పౌర్ : పైపు V మరియు VI క్వార్టర్లకు ఫెన్సింగ్, గేట్సు నిర్మాణచేయుటకు నిమిత్తం భారత ప్రెసిడెంటు తరపున సీలు వేసిన ఐటం రేటు టెండర్లను సెంట్రల్ పి.డబ్ల్యు. డి. లో గుర్తింపబడిన కంట్రాక్టర్లనుండి మరియు తగిన తరగతులకు చెందిన ఎం. ఇ. ఎస్., రైల్వేస్, రాష్ట్ర పి. డబ్ల్యు. డి. లకు చెందిన కంట్రాక్టర్లనుండి విగ్జిక్యూటివ్ ఇంజినీర్, వైజాగ్ సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యు.డి. 6-53-4 వాల్తేర్ అప్‌లాండ్స్, విశాఖపట్నం—3 వారు 24, ఫిబ్రవరి 1971 తేది సా. 3 గంటల వరకు స్వీకరించెదరు.

అంచనా విలువ రు. 25,791/—
ధరావతు రు. 645/—

టెండర్లు అదే రోజు సా. 3—30 గంటలకు తెరువబడును. ధరావతు డబ్బును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి తీసుకున్న చెలానును లేదా రిజర్వు బ్యాంకు గ్యారంటీ యిచ్చిన షెడ్యూలు బ్యాంకుల నుండి డిపాజిట్ అట్‌కాల్ రసీదును టెండరుకు జతపరచి పంపవలెను. టెండరు ఫారములను, నిబంధనలను రూ. 5—00లు చెల్లించి అన్ని పని రోజులలోనూ 22 ఫిబ్రవరి 1971 సా. 5 గంటల వరకు ఈఆఫీసు నుండి పొందవచ్చును. ఈడబ్బు తిరిగియివ్వరు.

ధరావతు చెల్లించని కంట్రాక్టర్ల యొక్క టెండర్లను నిరాకరించెదరు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ. 1.50, సా. 7.00 ఆంగ్లంలో వార్తలు: ఉ. 6.40. 8.15 మ. 1.30, సా. 6.00 రా. 9.00, 10.30.

మంగళవారం, ఫిబ్రవరి 9

హైదరాబాద్ -ఎ
(405.4 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తి ముక్తావళి 6.50 స్తుతిమాల 7.15 చిత్రసీమ 7.30 బి. ప్రమీల 8.30 విజయవాడవలె.

మ:—11.45 ఉన్నత పాటశాలలకు 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పనితావాణి 1.40 చిత్ర సీమ 2.00 లలిత సంగీతం.

సా:—5.30 వయోలిన్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.30 బి. ప్రమీల 8.00 పరిచయ సత్రం 8.30 మీరు కోరిన పాటలు 9.15 విజయవాడవలె 10.35 జనగణమన.

హైదరాబాద్ -బి

(కడప:—333.3 మీ)
(విశాఖపట్నం:—322.6 మీ)
సా. 5.55 నుండి రా. 10.35 వరకు

(217.4 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత్ 6.45 వయోలిన్ 7.45 చిత్రసీమ 8.15 స్వీయకవిత 8.30 చిత్రపటే సే.

మ:—2.00 వయోలిన్ 2.20 వయోలిన్.

సా:—5.30 హిందూస్థానీసంగీతం 6.30 లలిత సంగీతం 6.45 చిత్రపటే సే 7.30 క్రీడారంగ సమీక్ష 7.45 చిత్రసీమ 8.30 సుగం సంగీత్ 9.00 చిత్రపటే సే 10.30 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 7.15 లయ విన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీత శకలాలు 8.30 కె. ఎల్లమందరాజు. వయోలిన్.

మ:—11.45 ఉన్నత పాటశాలలకు 12.05 కె. ఎల్లమందరాజు : వయోలిన్ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పనితావాణి 1.40 సమీపంపటలు.

సా:—5.30 హైదరాబాద్‌వలె 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయవార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కల్పలత 7.15 పంటసీమలు 7.45 యువభారతి 9.15 వాసా కృష్ణమూర్తి : వీణ 10.35 జనగణమన.

మద్రాసు-ఎ
(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 వేణువు 8.45 చిత్రగానం 9.15 వాద్య సంగీతం 9.30 జి. కె. రాజేశ్వరి 10.00 వీణ

సా:—11.45 మానిల సెయిదిగల్ 12.00 సి. జి. నిత్యానందం 1.30 చిత్ర గానం 1.40 వాద్యగోష్ఠి.

సా:—5.30 సంగీత పాటము 6.15 కార్యక్రమ వివరణ 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.15 జి. కె. రాజేశ్వరి 9.15 బి. రాజం అయ్యర్ 10.50 లలిత సంగీతం 11.00 జనగణమన.

దినఫలం

నూతన వ్యవహారాలకు ఫిబ్రవరి 8:సోమవారం ఉదయం 9—16 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది. 9 మంగళవారం తిథి మంచిది కాదు. సాయంత్రం 3—38 వరకు నక్షత్రం మంచిది తరువాతమంచిదికాదు. ప్రయాణాలకు ఫిబ్రవరి 8 సోమవారం ఉదయం 9—16 వరకు తిథి మంచిది తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది (మధ్యాహ్నం 1—18 వరకు ధూమ్రయోగం మంచిదికాదు. తరువాత ధాత్రి యోగం మంచిది) 9 మంగళవారం తిథి మంచిది కాదు. సాయంత్రం 3—38 వరకు నక్షత్రం మంచిది (వర్జనూనయోగంమంచిది) తరువాత మంచిదికాదు (ఆనందియోగం మంచిది) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినవలం: ఫిబ్రవరి 8—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు క్రమంగా నెరవేరతాయి. అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగాఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. తీర్థయాత్రలు చేస్తారు. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి అభిస్తుంది. అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కావచ్చును.

8.2.71 సోమవారం
శక. సం. 1892 మాఘ మాసం 18

మేషం

అన్ని వ్యవహారాల్లోను హడావుడి అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవులు అశ్వినీ నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలతలభిస్తుంది. సంతోషకరమైన వార్తలనువింటారు. ఆరోగ్యం బాగుంటుంది. రోహిణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగా ఉంటుంది.

మిథునం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభించగలవు. అలంకార వస్తువులు కొంటారు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. పునర్వసూ నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగా ఉంటుంది.

సింహం

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఉద్యోగంలో కార్యభారం పెరగగలదు. మఘా నక్షత్రజాతకులు మిగిలిన వారికంటే ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఉత్తర నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి. విశాఖా నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా వుండదు.

వృశ్చికం

ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. మిత్రులకు సహాయం చేస్తారు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగా ఉంటుంది.

ధనుస్సు

కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఆందోళన గురికాగలరు. ప్రయాణాలు వాయిదావేయడం మంచిది. మూలా నక్షత్ర జాతక



పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు జరుపుతున్న ఢిల్లీ ప్రదర్శకులవైపు వస్తున్న పాకిస్తాన్ హైకమిషన్ ఉద్యోగులు.

సెయింట్ జోసెఫ్ మహిళల విద్యాకళాశాల రజితోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 7 : స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా విద్యాకళాశాల (బి. ఇ. డి. ట్రైనింగ్ రజితోత్సవాలు నిన్న ఇక్కడ ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ ఆర్చిబిషప్ రెవరెండ్ జోసెఫ్ మార్కుగోపు రజితోత్సవాలను ప్రారంభిస్తూ కాన్వెంట్ సంస్థలోని సిస్టర్స్ సేవావిరతిని ప్రస్తుతించారు. పేద, నిరా గ్యులవల్ల వారి ప్రేమ కరుణ అపారమైనవని అన్నారు. శ్రీమతి సిస్టర్ గుంటూరు జిల్లాకు 1904లో వచ్చారని అప్పటి నుండి విద్యా తదితర రంగాలలో గణనీయమైన సేవ చేస్తున్నారని ఆర్చి బిషప్‌గోపు వివరించారు.

ప్రాథమిక విద్యావ్యాప్తికి సిస్టర్ స్టానిస్‌లాస్ వంటివారు చేసిన కృషి వర్ణనాతీతంగా ఇక్కడ శిక్షణ కళాశాల ఏర్పాటు అయిందని ఆయన అన్నారు.

అంతకు ముందు సిస్టర్ రోజిటెర్ సలీనా స్వాగతం చెప్పారు.

ప్రిన్సిపల్ సిస్టర్ అన్నామేరియా నివేదిక సమర్పిస్తూ సెయింట్ జోసెఫ్ ప్రాథమిక పాఠశాల 1918 లో ప్రారంభింపబడినదని 1928 లో ఉన్నత పాఠశాలగా రూపొందినదని అన్నారు, మహిళల బి. ఇ. డి. శిక్షణ కళాశాల 1946 లో స్థాపింపబడినదని ఆంధ్ర పాంతంలో మహిళల ట్రైనింగ్ కళాశాల ఇదొక్కటేనని ఆమెవివరించారు. 200 మంది విద్యార్థినులలో కళాశాల పూర్తి ఫలితాలు పొందుతున్నదన్నారు.

గుంటూరు బిషప్ రెవరెండ్ ఇగ్నేషియస్ ముత్తుడి చిత్రపటాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్తర కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సర్వి దానందవారు ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

మిక్కిలి తక్కువ వెలలో
అధికతరమైన ఉపయోగము గలవి
మెర్క్యూరీ
పెన్సిల్స్
పెద్ద స్టేషనరీ డీలర్లందరివద్ద జేకమంతటా లభించగలవు.
తయారుచేయువారు: మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ, 3, స్ప్రింగర్స్ వీధి, మద్రాస్—1.

గృహనిర్మాతలారా!
కంట్రాక్టరులారా!
శిల్పనిపుణులారా!
కెమ్‌ప్లాస్ట్
PVC కొళాయి గొట్టములు
మీ కట్టడములకు నిర్మాణములకు
సాధారణంగా వుపయోగించే
GI కొళాయి గొట్టములకంటె
6 అదనపు లాభాలు:
1. తక్కువ వెల
2. నిర్మాణపు ఖర్చులు తక్కువ
3. దీర్ఘకాలపు మన్నిక
4. నిర్మాణ సౌలభ్యము
5. రాపిడివల్ల తక్కువ నష్టము
6. నున్నటితలము
కెమ్‌ప్లాస్ట్
PVC కొళాయి గొట్టాలు
విశిష్టతకు పూచీగా వుంటాయి
కెమ్‌ప్లాస్ట్ PVC కొళాయి గొట్టములు ప్రపంచ ప్రసిద్ధిని పొందిన B.F. గుడ్‌రిచ్ కెమికల్ కంపెనీ, యు.యస్.ఎ. వారి సాంకేతిక సహకారముతో మెట్టూర్‌డామ్, కెమ్‌ప్లాస్ట్ ఫ్యాక్టరీలో తయారుచేయబడినవి.
మీ నిర్మాణాలను వీటితో నిర్మించి 6 అదనపు లాభాలను పొందండి
కెమ్‌ప్లాస్ట్ PVC కొళాయి గొట్టములు
Chemplast
IS నిర్దేశము: 4985-1968
తయారుచేయువారు:
కెమికల్స్ అండ్ ప్లాస్టిక్స్ ఇండియా లిమిటెడ్
దస్ బిల్డింగ్స్, 175/1 మౌంటు రోడ్డు, మద్రాసు-2.
ఆంధ్రప్రదేశ్‌లో పంపకదారులు:
సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజెన్సీస్) ప్రైవేటు లిమిటెడ్
7-3-692 రాష్ట్రపతి రోడ్డు, కింగ్‌కోఠి ఎ.పి; ఫోను 74591—తంతి SICAL;
18-90 పది స్ట్రీట్, విజయవాడ-1. ఫోను 4251—తంతి SICAL;
21-35-13 కనకమహాలక్ష్మి అమ్మవారి స్ట్రీటు, విశాఖపట్టణము-1.
ఫోను 2447 & 2446—తంతి GOODWILL
CP1:3987

రాజమండ్రి ప్రాంతంలో ఎన్నికల ప్రచారం

వివిధ అభ్యర్థుల సన్నాహాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 7 : రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గానికి, కాకినాడలో జిల్లా కలెక్టరు వద్ద ఇద్దరు అభ్యర్థుల దరఖాస్తులు దాఖలైనాయి. ఇద్దరూ ఇండిపెండెంట్లు—శ్రీ పరిసెట్టి సత్యనారాయణమూర్తి, శ్రీ రావిపాటి కేశవరావు. ఈ ఇద్దరూ రామచంద్రపురం తాలూకావారే. వీరి ప్రచారం ఇంకా రాజమండ్రి దాకా రాలేదు.

వ్యవస్థా కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ డి. ఎస్. రాజు 14 సంవత్సరాలుగా ఈ స్థానంలో ఉన్నవారు. వీరితో కూడా జనసంఘం, స్వతంత్రపార్టీల ప్రముఖులూ, మాజీ శాసనసభ్యుడు శ్రీ వడ్డి ముత్యాలరావు, శ్రీ మారిన జగన్నాథరావు, శ్రీ ఎం. బి. బి. ఎస్. ఆర్. శర్మ, శ్రీ చల్లా అప్పారావు ప్రభృతులూ— శ్రీ ఏలేటి శేషగిరిరావు వెంట రాగా ఇంతవరకూ రాజమండ్రి తాలూకాలో చాలా గ్రామాలూ, రామచంద్రపురం తాలూకా కొప్పూరు గ్రామాలు ఒకసారి సంచారం చేసి ముఖ్యులను కలసి వచ్చారు.

ఆచార్య రంగా రాజమండ్రి తాలూకా కోరుప్రోలు, తొండవరం, పిఠాపురం, ముగ్గుళ్ల, [illegible], తీపాలగుప్పం, వరంగల్లపాడు, రామచంద్రపురం, పురుషోత్తపట్నం ప్రముఖ రైతులను కలుసుకుని, డాక్టర్ రాజు పక్షాన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించిందని పిలుపునిచ్చారు.

కొత్త కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. బి.పి. పట్టాభిరామారావు స్వయంగానూ, ఆయన పంపిన శ్రీ మితుల అధ్యక్షులతో కూడా గ్రామ సమితుల ప్రాంతాలూ సందర్శించి తమ బలం కూడగట్టుకుంటున్నారు. మంత్రి శ్రీ రావి రంగారాజు, శాసనసభ్యుడు శ్రీ బత్తిన సుబ్బారావులు విడివిడిగా చాలా గ్రామాలు సందర్శించి, సుస్థిర కేంద్ర ప్రభుత్వ నిర్మాణానికి ప్రధాని వర్గమునే మన్నించవలసిన అవసరం నచ్చజెప్పుతున్నారు.

శ్రీ కాండ్రు వీరన్న, శ్రీ కోర్ల తమ్మయ్య, శ్రీ మద్దగిడ బీవరాజులు కోరుకొండ సమితి, రాజానగరం సమితి గ్రామాలలో గట్టి కృషి చేస్తున్నారు. శ్రీవాక అప్పలస్వామి, శ్రీ పెరుమాల వీరభద్రరావు, శ్రీ కొత్త సూర్యనారాయణమూర్తి పట్టణంలో కృషి చేస్తున్నారు.

ఇండిపెండెంటు శ్రీ చల్లగళ్ల వరపేరం తాము స్వయంగానూ, తమకు గల బహు బంధువర్గంతోనూ మూడు తాలూకాలలో సంచారము చేయుచు మేగాక ముఖ్యమైన గ్రామాలకు శ్రీ ఉండవల్లి సత్యనారాయణమూర్తిని (జన కాంగ్రెస్ అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు) తీసుకువెళ్లి తమ బలం పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి ఎం. ఎస్. సి. రాజమండ్రి, రామచంద్రపురం తాలూకాలు రెండింటిలోనూ వాలా గ్రామాలలోని చిన్న రైతులనూ, వ్యవసాయ కూలీలనూ కార్మిక వర్గములనూ జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ముళ్లపూడి సూర్యనారాయణ వంటి పార్టీ ప్రముఖులతో కలసి సంచారం చేసి తమ బలం పదిలపర్చుకొంటున్నారు.

వీరు గాక శ్రీ దుర్గా సుబ్బారావు (రిటైర్డ్ డి. ఎస్. పి.), శ్రీ తోడపాటి రామలింగేశ్వరరావు (దేశసేవ సంపాదకుడు), మైనారిటీస్ అండ్ లేబర్ పార్టీ తరపున ఒకరూ (శ్రీ మావిరయ్య అని అంటున్నారు) పోగిడ్డా సీటుకు పోటీ చేసిన ఇండిపెండెంటు అభ్యర్థి యువ సారిజా శ్రీ మోతా నారాయణరావు కూడా దరఖాస్తులు చేయుచున్నట్లు స్థానికంగా తెలుస్తున్నది.

తూర్పుగోదావరిలో పోలింగ్ ఏర్పాటు

కాకినాడ, ఫిబ్రవరి 7 : తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడ, రాజమండ్రి, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గాలలో ఎన్నికల సందర్భంగా 1911 పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. కనకాంజయ్య పత్రికా ప్రకటనలో తెలియజేశారు. వాటిలో 520 పురుషులకు, 520 స్త్రీలకు, 871 ఉభయులకు ఏర్పాటు చేశారు. (స్వ.వి.)

వర్జీనియా పొగాకు కొనుగోలు రేటు

క్వింటాల్ కు రు 605 లు ఉండాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విజ్ఞప్తి

నత్తెవల్లి, ఫిబ్రవరి 7: శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఒక ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నారు :

వర్జీనియాపొగాకుకొనుగోలుమొన్నటి వరకు ఎవరూ ప్రారంభించలేదు. మొన్ననే ప్రారంభించారు. నిరుడుజనవరి25,26లో ప్రారంభం అయిన అమ్మకం ఈ ఏడు ఫిబ్రవరి 5 వరకు ప్రారంభించక రైతులను అయోమయ స్థితిలో ఈ ఏడాది ధరలు లేవన్న భావం కల్పించి తక్కువ ధరలకు అమ్మవలసిన దీన స్థితిని కలిగించుటకుగాను గుత్తసంస్థయగు ఐ. ఎల్. టి. డి. ఎదురుచూస్తూ కూర్చుంది. వారుమొన్న ప్రారంభించడంతో వారే ధరకు ప్రారంభించారో మాని ఇతరులు కొనుటకు వేచివున్నారు.

మొన్న అమ్మకం ప్రారంభించినా గరిష్ఠ ధర రు 550కు మించలేదు. నిరుడు రు 550కి కొన్నారు. అందుపై ఇండియా టుబాకో కంపెనీ ఎక్సపోర్టు ప్రమోషను కన్సల్టు వగైరా సంస్థల ఆందోళన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఎటిటి ధరకు ఒక పదిశాతం అంటే రూ 605 రూపాయిలకు కొనవలెనని అదనులో కొనుగోలు ప్రారంభించవలెనని నిర్ణయించారు. ఆ ఆలోచన అమలు అమలులోకి ఐ. ఎల్. టి. డి. తేనే లేదు. అది అదనులోనికి రానప్పుడు స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ కొనుగోలు ప్రారంభించి ఉంటే ప్రభుత్వం నిర్ణయం ఐ. ఎల్. టి. డి. విధిగా అమలు జరిపి ఉండవలసి వచ్చేది. అదిలేకుండా ఈ పది రోజులు ఆలస్యం చేయడంవల్ల పొగాకు రైతులకు అనుమానాలు ప్రబలినవి. ఇతర కొనుగోలు దారులు రంగంలోకి అసలు రానేలేదు.

మొన్న ప్రారంభించినా క్రిందటి సంవత్సరపు ధరయే రు 500 ప్రారంభించడంతో ఇతరులు అంతకు మించలేదు. అంటె కేంద్రం ఆదేశించిన అదనపు రు 50లు వరకు రాని దుస్థితి ఏర్పడింది. వెంటనే ప్రభుత్వం జోక్యం కలిగించుకొని రు 605రూపాయల ధరకు ఐ. ఎల్. టి. డి. దానితోబాటు యితర కంపెనీలు కొనుగోలు చేసేటట్టు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్య తీసుకున్న తర్వాత పెంచితే రైతాంగానికి రావలసిన ధర మధ్య దళారీలకు లభించినట్లవుతుంది. రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు లభించేటట్లు చూడాలి అని శ్రీ వావిలాల విజ్ఞప్తి చేస్తున్నారు.

—:o:—

జగ్గయ్యపేటలో కొత్త కాంగ్రెసు ఎన్నికల ప్రచారం

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 7 : ఇక్కడ కొత్త కాంగ్రెసు ఎన్నికల కార్యాలయానికి, యువజన కాంగ్రెసు కార్యాలయానికి వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

బహిరంగసభకు శాసన సభ్యుడు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గెదెల బుచ్చిరామ శేషయ్య (శేషీ) అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు ప్రభుత్వం గావించిన ప్రజోపయోగకరమయిన కార్యక్రమాలను శ్రీ శేషీ వివరించారు. పార్లమెంటరీ నియోజక వర్గం నుండి డాక్టర్ కె. సిహ్. రావును గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ వాసిరెడ్డి మంజుశ్రీ (శ్రీఉండే మొదలయిన వారభూషణులు ప్రసంగించారు.

ఆర్థిక సమానత రాకుండా వర్గవిభేదం ఉన్నంతవరకు దేశం అభివృద్ధి చెందదని వ్యవసాయమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం చెప్పారు. బ్యాంకుల జాతీయం, రాజభరణాల రద్దు మొదలయిన అంశాలను వివరించారు. ఇందిరాగాంధి ప్రధానమంత్రి అవడానికి నేనే దిగ కోరారు. శ్రీ చింతా జనార్దనరావు వందన సమర్పణ చేశారు.

సంగోలు, ఫిబ్రవరి 7: ఒంగోలు తాలూకా కున్న [illegible] తేలు [illegible] అగ్రి [illegible] ఎన్నికలకు [illegible] ఇళ్ళు [illegible]

ప్రజాస్వామ్య పార్టీల అభ్యర్థులు

సంస్థా కాంగ్రెసు మద్దతు : కృష్ణాజిల్లా కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 7 : కృష్ణాజిల్లా సంస్థా కాంగ్రెసు కార్యవర్గ, డి. సి. సి, పి. సి. సి. సభ్యుల, అభిమానుల సమావేశం ఇక్కడ జరిగి కృష్ణాజిల్లాలోని మూడు పార్లమెంటరీ సీట్లకు (విజయవాడ, గుడివాడ, బందరు) ప్రజాస్వామ్య వర్గాల సంస్థా కాంగ్రెసు, స్వతంత్ర, జనసంఘ, ఎస్. ఎస్. పి. ల కూటమి నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించటానికి కృషి చేయవలసిందిగా ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఆహార కార్పొరేషన్‌వారు రైతులనుండి ధాన్యం కొనుగోలు నిలుపుదల చేసేందుకు ఆందోళన వ్యక్తం చేస్తూ వెంటనే ఆహార కార్పొరేషన్‌చేత ధాన్యం కొనుగోలు చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ప్రభుత్వము పనులు చేస్తున్న డ్రయిన్ నేజి పెన్సులను నిలిపివేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఒంగోలు నియోజకవర్గంలో శ్రీ రంగా పరటన

పామ్పూరు, ఫిబ్రవరి 7: ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి లోకసభా స్థానానికి పోటీ చేస్తున్న శ్రీమతి భారతీదేవి రంగాను బలపరచవలసిందిగా కోరుతూ పామ్పూరు, కాకుమానుపిర్కాలలో 23 గ్రామాలలో శ్రీ ఎన్. జ. రంగా పర్యటించారు. శాసన సభ్యుడు శ్రీ వై. వెంకట్రావు, ప్రభృతులు శ్రీ రంగా వెంట ఉన్నారు. సభలలో ప్రసంగించారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చిన్న కార్లు తయారీకి కొడుకునకు తోడ్పడిన అంశాన్ని ఆయన వివరించారు.

కొత్తపలిలో వస్త్రప్రదర్శన

పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు

కొడాలి, ఫిబ్రవరి 6 : కృష్ణాజిల్లా దివి తాలూకామొవ్వమండలిలోని కొత్తపల్లి గ్రామంలో అప్పర్ ప్రైమరీ పాఠశాల వార్షికోత్సవం ఇటీవల మొవ్వ మండల అధ్యక్షులు శ్రీ పరుచూరి రామమోహనరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ వల్లికొండ సూర్యయ్య జండా ప్రతిష్ఠావిష్కరించారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ టి. కుమారస్వామి, నాయుడు శ్రీమతి తుమ్మల సరస్వతమ్మ బహూకరించిన గోడగడియారమునకు ప్రారంభోత్సవం చేశారు.

పన్నా ప్రదర్శనకు శ్రీ జి. ఎస్. వి. రామారావు ప్రారంభోత్సవం గావించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యార్లగడ్డ సీతారామయ్య పాఠశాల నివేదిక సమర్పించారు.

శ్రీయుతులు కొల్లూరి కోటేశ్వరరావు, టి. కుమారస్వామి, జి. ఎస్. వి. రామారావు, ఎ. అప్పారావు, బల్లాజార్‌రాజా, ఎం. నాగరాజు, ఎం. వి. కృష్ణారావు, జి. వెంకటేశ్వరరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, గండమూడి మోహనరావు తుమ్మల కుటుంబరావయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ గొట్టిపాటి రామచంద్రరావు బహుమతి ప్రదానం గావించారు.

శ్రీయుతులు గొట్టిపాటి రామచంద్రరావు గొర్రెపాటి వెంకట సుబ్బయ్య కవి ప్రభృతులు పంచాయతీ అధికారులు పన్ను వసూలు [illegible] పాల్గొన్నారు.

శ్రీ [illegible] వందన సమర్పణ గావించారు.

నరసరావుపేట సీటు కు తప్పుడు ప్రచారం

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యదర్శి సుంకర సత్యనారాయణ ఖండన

విజయవాడ, ఫిబ్రవరి 7 : శ్రీ ఎర్రం నరసింహారావు అనే వ్యక్తి నర్సరావుపేట పార్లమెంటరీ నియోజక వర్గంలో సంస్థా కాంగ్రెసు, స్వతంత్ర, జనసంఘం, ఎస్. ఎస్. పి. పార్టీలతో కూడిన జాతీయ ప్రజాస్వామ్య కూటమి తరపున అభ్యర్థి అని ప్రచారం చేసుకుంటున్నట్లు తమకు తెలియవచ్చిందని ఆయన వంటి అభ్యర్థి కాదని స్పష్టం చేస్తూ రాష్ట్ర స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ ప్రకటిస్తున్నారు.

అభ్యర్థి నిర్ణయం కాగానే పత్రికలలో ప్రకటించబడుతుందని అంతదాకా వేచి ఉండాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

పెద్దాపురంలో ఎన్నికల ప్రచారం

జనసంఘ సభ

పెద్దాపురం, ఫిబ్రవరి 7 : ఈ నాడు ఇందిరాగాంధి కమ్యూనిస్టులతో చేతులు కలిపి నియంతృత్వ పరిపాలన సాగించాలని చూస్తోంది అందుకు ఇందిరాగాంధిని గద్దె దింపి ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్ అభ్యర్థిని గెలిపించవలసిన అవసరం ఈ నాడు ప్రజలందరికీ ఉన్నదని, తూర్పు గోదావరి జిల్లా పాతకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఏలేటి పద్మరాజు ఇక్కడ పేర్కొన్నారు.

పెద్దాపురం జనసంఘం ఆధ్వర్యాన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహించారు.

కాకినాడ పార్లమెంటుకి ఫ్రంట్ తరపున పోటీ చేస్తున్న జనసంఘం అభ్యర్థి శ్రీ పి. వి. ఎస్. రాజు ప్రసంగిస్తూ, సుమారు పది రోజుల నుండి ఈ నియోజక వర్గంలో గల గ్రామాలలో పర్యటించానని, అనేక మందిని కలసికోగా, మీకు వోటు వేస్తామని ధైర్యంగా చెప్పిన వారొక్కరూ కనపడలేదనీ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ప్రజలకు అంత భయం కలిగిందనీ, ప్రజాస్వామ్య రక్షణకు ధైర్యంగా ప్రజలు ముందుకు వచ్చి ఫ్రంట్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

రాష్ట్ర జనసంఘం కార్యకర్త శ్రీ పి. వి. రామారావు, శ్రీ పాలకుర్తి బుల్లిరాజు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

జనసంఘం అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. రామారావు స్వాగతం పలికారు.

శ్రీ డి. వి. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

తాడేపల్లిగూడెంలో డా. తిలక్ ఎన్నికల ప్రచారం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 7 : పదవ తరగతి, బిఏ ప్రజల పరిస్థితి మెరుగుకావడానికి కమ్యూనిస్టుపార్టీ నిలబెట్టే అభ్యర్థులను గెలిపించవలసిందిగా ఇక్కడ జరిగిన ఎన్నికల సభలో శ్రీ వంకా సత్యనారాయణ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సవరించి నలిసి పరిస్థితి ఏర్పడిందన్నారు.

బీదలకు ఉచితంగా వైద్య సదుపాయం సమకూర్చాలని పార్లమెంటుకు సిటీ చేస్తున్న అభ్యర్థి డాక్టర్ తిలక్ చెప్పారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో పండ్ల తోటలకు శీతల గిడ్డంగులు ఉండవలసిన అవసరాన్ని వివరించారు. ప్లాన్లలో ఎన్నికలలో తమను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. వి. ఎస్. కవి, సుబ్బరాజు ప్రభృతులు ప్రసంగించారు.

నర్సీపట్నం సభలో

[illegible] సీట, ఫిబ్రవరి 6 : [illegible] ఎన్నికల [illegible] ఉండేవి.



ఫాక్టమ్‌ఫాస్‌తో పండిన
ద్రాక్షపళ్ళు ఎన్నడూ పుల్లగా వుండవు
అంతేగాదు. వీర్యవంతమైన, బరువైన, కండగల్గిన, పళ్ళు గుత్తులలో కాస్తాయి. మీ ద్రాక్ష తోటలకు సంకీర్ణ ఎరువు ఫాక్టమ్‌ఫాస్ వాడి, నాణ్యమైన, ఆరోగ్యవంతమైన, క్రిమికీటక బాధల నిరోధించగల ద్రాక్ష గుత్తులను ఎల్లప్పుడూ పండించండి.
శిఫారసు చేయబడిన రసాయన ఎరువుల మోతాదులు. కిలోగ్రాములలో

	ఫాక్టమ్ ఫాస్	సల్ఫేట్ ఆఫ్ పొటాష్	యూరియా	[illegible]
ఒక్కొక్క ద్రాక్ష తీగకు— (రెండు కత్తిరింపులకు)	16 : 20	[illegible]	[illegible]	[illegible]

FACT
ఫాక్ట్ కర్షక బంధు
ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కూర్ లిమిటెడ్
ఉద్యోగమండల్-కేరళ
ఆంధ్రప్రదేశ్ ఏరియా ఆఫీసు: షావూర్‌వాడి, హైద్రాబాద్-4.
ప్రాంతీయ కార్యాలయాలు:- నిజామాబాద్, వరంగల్, కర్నూలు, వెల్లూరు.
Drip 2: EKM.FT.154.TL
[illegible] డిస్ట్రిబ్యూటర్లు:
వైజాగ్ ఫెర్టిలైజర్ కంపెనీ

అదృష్టం వరించిన అభ్యర్థి

బొంబాయి, ఫిబ్రవరి 7 : తనకు రైలు ఇంజనుకు ఎన్నికల చిహ్నంగా కేటాయించవలెనని ఆయన కోరారు. కాని ప్రత్యర్థులు అందుకు ఆక్షేపణ తెల్పారు. అయినప్పటికీ, ఆయనకు రైలు ఇంజన్ చిహ్నం రాసే వచ్చింది.

ఇలా సిద్ధ పంపల్పుశెట్టివారు మన్నపిత్త తాతా కుటుంబానికి చెందిన వ్యక్తి శ్రీ నాథల్‌తాతా. తాతా సంస్థ తయారు చేసేపాటలో రైలు ఇంజనులు కూడా ఉన్నాయి.

ఈ చిహ్నం కేటాయింపు విషయంలో ఆక్షేపణలు వచ్చినందున దక్షిణ బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల అధికారులు అభ్యర్థులచేత లాటరీ తీయించారు. అప్పుడు అదృష్టం శ్రీ తాతాని వరించింది.

11 రాష్ట్రాలలో పోటీలు తీరు

సగంమంది అభ్యర్థుల ఉపసంహరణ

బొంబాయి, ఫిబ్రవరి 7 : లోక్‌సభ నిన్నికలకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు (నామినేషనులు, ఉపసంహరణలు) దేశంలోని దాదాపు సగ భాగంలో (256 సీట్లకు నిన్నటితో పూర్తి అయినాయి. మొత్తం 11 రాష్ట్రాలలోని 9 రాష్ట్రాలలోను మూడు కేంద్రపాలిత ప్రాంతాలలోను ఎన్నికల యుద్ధంలో పాల్గొనే అభ్యర్థులు తెలియవచ్చారు.

వీటిలో జనవరి 27న నామినేషనులు ప్రారంభమైనాయి. ఆదిలో అభ్యర్థి పత్రాలు దాఖలు చేసినవారిలో దాదాపు సగంమంది ఉపసంహరణలకు చివరి రోజు అయిన నిన్నటికి ఉపసంహరించుకున్నారు

గుజరాత్, హిమాచల ప్రదేశ్, కేరళ, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లలోని 152 సీట్లకు 738 మంది పోటీ చేస్తున్నారు. యు. పి. లోని 85 సీట్లలోను 55 సీట్ల వివరాలు చేరాయి. వానికి వచ్చిన 890 నామినేషనులలోను 358 మంది మాత్రమే తిరిగి మిగిలారు.

తమిళనాడు, బీహారులలో నామినేషనుల ఉపసంహరణకు మరి రెండు రోజుల గడువు ఉంది.

ఈ లోగా రెండవజట్టుగా ఆ రాష్ట్రాలలోను, ఆయిదు కేంద్రపాలిత ప్రాంతాలలోను నామినేషనుల దాఖలు ఘట్టం ప్రారంభమైంది.

అక్కడివరకు, మిగిలినవి, ఆమ్నీ దీవులు కొత్త కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. [illegible] ఎన్నికైనారు.

ప్రస్తుతం నామినేషను దాఖలు అవుతున్న రాష్ట్రాలు ఇవి : ఆంధ్రప్రదేశ్, పంజాబ్, జమ్ము—కాశ్మీర్, మైసూరు, ఒరిస్సా, బంగాళ్, చండీగఢ్, దాద్రా—నాగర్‌హవేలి, ఢిల్లీ, గోవా—దయ్యూ—డామన్, పుదుచ్చేరి. ఈ నెల 8 ఈ రాష్ట్రాలలో నామినేషన్ ఆఖరు తుది గడువు. ఉపసంహరణకు వ్యవధి 11వ తేదీ వరకు ఉంది.

శ్రీ ధిలాన్ నామినేషన్

అమృతసర్, ఫిబ్రవరి 7 : లోక్‌సభ సభాపతి శ్రీ గురుదయాల్‌సింగ్‌ధిల్లాన్ నిన్న ఇక్కడ కొత్త కాంగ్రెసు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

న్యూఢిల్లీలోని పాక్ హైకమీషనర్ కార్యాలయము ఉత్తరభాగంలోని పద్మ అనే జనసంఘ ఫ్లాగ్‌ను శ్రీ ఎం. ఎ. సోంధీ అరెస్టు అయిన దృశ్యం.

నక్సలైట్ సమస్యపై దృఢ చర్యతోపాటు అవగాహన

కలకత్తాలో ప్రధాని ఉదాటన

కలకత్తా, ఫిబ్రవరి 7 : నక్సలైట్ల సమస్య పట్ల ప్రభుత్వం దృఢంగా వ్యవహరించాలనీ, అయితే ఆ సమస్యను అవగాహన చేసుకొనడం కూడా అవసరమనీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మొన్న ఇక్కడ చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో చెలరేగుతున్న దౌర్జన్య కాండకు నిరుద్యోగ సమస్యయే కారణమన్న సూచనను ప్రధాన మంత్రి ఆమోదించలేదు. నిరుద్యోగం దానికి తోడ్పడి ఉండవచ్చుగాని అదే ఏకైక కారణంకాదు. అని కూడా ఆమె కలకత్తా ప్రెస్ క్లబ్ సమావేశంలో అన్నారు.

సమాజంలో కనిపిస్తున్న వెనుకటి నిరంకుశ తత్వం, కనుమరుగు యువజనులనిరసనకు కారణమయ్యాయి. చాలా తరాలవారు ఆదర్శాలు మొగ్గలైన వాటిని గూర్చి మాట్లాడారు. కాని వారు ఆ ఆదర్శాలకు అనుగుణంగా జీవించడంలేదని యువజనులు గ్రహించారు. మనం (ఆదర్శాలను నిర్దేశించినవారు) కనుమరుగైనా అయి ఉండాలి లేదా ఆ ఆదర్శాలే చెడ్డవి అయి ఉండాలి. అని కూడా ప్రధాన మంత్రి తెల్పారు.

దేశానికి ఎక్కువ బెడద కలిగేది నక్సలైట్లవల్లనా లేక మార్క్సిస్టులవల్లనా అని ప్రశ్నించగా, దౌర్జన్య పూరిత కార్యకలాపాలు దేశానికి ప్రమాదకరమని శ్రీమతి గాంధి అన్నారు. దౌర్జన్యకాండకు పాల్పడేవారు నక్సలైట్లు అయినా, మార్క్సిస్టులైనా, లేక జనసంఘం సహా మితవాదులైనా తేడా ఏమీ లేదు. ఈ మితవాద శక్తులకు కూడా దౌర్జన్య చర్యలలో విశ్వాసం ఉన్నది. అని ఆమె వివరించారు.

రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తామని మార్క్సిస్టు నాయకులు చేసిన ప్రకటనలు ప్రజాస్వామ్యానికి అనుగుణమైనవనిపించవని ప్రధాన మంత్రి చెప్పారు.

నక్సలైట్ సమస్య చాలా జటిలమైనది. ప్రభుత్వం ఒక వంక ఈ సమస్య పట్ల దృఢంగా వ్యవహరిస్తూ, వేరొకవంక దానినిఅవగాహన చేసుకొనడానికి ప్రయత్నించడం అవసరం. అని ఆమె అన్నారు.

నక్సలైట్ సమస్య బహుముఖమైనదనీ, ఇందులో ఇతర రకాల జనం కూడా ఉన్నారనీ ప్రధాన మంత్రి అన్నారు. నక్సలైట్లపేరు మీదుగా చాలా పనులు జరుగుతున్నాయి. ఇవన్నీరాజకీయమైనవనే వీలులేదు. ఈ దౌర్జన్య పూరిత వాతావరణంకలగావులగైనది. పేరు ఏదిపెట్టుకున్నా ఈ విధ్వంసక సంధ్రప్రమాదకరమైనది. ఇదిదేశానికి మంచిది కాదు. అని ప్రధాన మంత్రి స్పష్టంచేశారు.

సరిహద్దు పోరాటాలు, దుర్భిక్షంతో కూడిన కష్టకాలాన్ని అధిగమించి, ఇప్పుడిప్పుడే అభివృద్ధి సాధించే దశకు వచ్చాం. మన ఆర్థిక వ్యవస్థ సత్వరాభివృద్ధి సాధించే స్థితికి వచ్చింది. దానిని అడ్డగించరాదు. అడ్డగించడం దేశ ప్రజలకు చాలా అన్యాయం చేయడమే అవుతుంది. అని శ్రీమతి గాంధి అన్నారు.

మిక్కిలి సంపన్నమైన దేశాలు సహా శాంతి భద్రతల సమస్య లేని దేశమంటూ ప్రపంచంలోనే లేదని శ్రీమతి గాంధి చెప్పారు. ఆ దేశాల నాయకులతో నేను చర్చించాను. కొన్ని సంఘటనలను నేను స్వయంగాచూశాను. ఈ సమస్య అంత సులువైనది కాదు అని ఆమె వివరించారు.

జాతీయం చేయబడిన బ్యాంకుల ద్వారా యువజనులకు తోడ్పడేందుకు ప్రభుత్వం అనేక పథకాలను, కార్యక్రమాలను రూపొందించిందనీ, అవి చాలకపోతే, వాటిని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకొనవలసి ఉంటుందనీ ప్రధాన మంత్రి తెల్పారు.

అల్లర్లకు ప్రేరణలేదని ఎవరూ చెప్పజాలరని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి గాంధి అన్నారు. అల్లర్లకు విదేశీయుల మద్దతు ఏమైనా ఉన్నదేమో తమకుతెలియదన్నారు. విదేశీ ద్రవ్యం ఏమైనా అందుతున్నదేమో కూడా తమకు తెలియదనీ, ఒక వేళ అందుతున్నట్లయితే అది దేశానికి మంచిది కాదనీ ఆమె తెల్పారు.

శ్రీ అజయముఖర్జీ

కలకత్తా, ఫిబ్రవరి 7 : బంగ్లా కాంగ్రెసు అధ్యక్షుడు, మాజీ— ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ మిద్నపూర్‌జిల్లాలోని తమ స్వంత నియోజకవర్గమైన తమ్‌లుక్‌నుంచి అసెంబ్లీకి పోటీకి నామినేషన్ వేశారు.

బాంగ్లా నియోజకవర్గంలో కూడా శ్రీ జ్యోతిబసుతో శ్రీ ముఖర్జీ పోటీ చేయాలని బంగ్లా కాంగ్రెస్ తీర్మానించింది.

మామా, అల్లుడిల్ల పోటీ

జైపూర్, ఫిబ్రవరి 7 : రాజస్థాన్‌లోని అజ్మీర్ నియోజకవర్గంలో మామ, అల్లుడు పోటీ చేస్తున్నారు.

సంస్థా కాంగ్రెసు అభ్యర్థిగా మామ, కొత్త కాంగ్రెసు అభ్యర్థిగా అల్లుడు పోటీకి నిలబడ్డారు. వీరు శ్రీ విశ్వేశ్వరనాథ్‌భార్గవా (కొత్త కాంగ్రెసు), శ్రీ ముకుట్‌బిహారీలాల్‌భార్గవా (సంస్థా కాంగ్రెసు).

ఈ నియోజకవర్గంలో మరి ముగ్గురు ఇండిపెండెంట్లు కూడా పోటీ చేస్తున్నారు.

జా పేరు, సామాన్యుని పేరు ఒక్కటే; ఇద్దరి మధ్య పోటీ

జైపూర్, ఫిబ్రవరి 7 : భరతపూర్‌లో సభ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న ఇరువురు అభ్యర్థుల పేర్లు ఒక్కటే. కాకపోతే అందులో ఒకరు భరతపూర్ మహారాజు, రెండవవ్యక్తి సామాన్యుడు. రెండు పేర్లూ బ్రిజేంద్రసింగ్.

రాజా బ్రిజేంద్రసింగ్ బి.కె.డి. అభ్యర్థి. సామాన్య బ్రిజేంద్రసింగ్ ఇండిపెండెంటు.

ఉదాహరణ : జోధ్‌పూర్ రాజ [illegible] కే యిచ్చారు

జైపూర్, ఫిబ్రవరి 7 : రాజస్థాన్‌లో జోధ్‌పూర్ నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్న ఇండిపెండెంట్‌లు ఒంటె గుర్తు కావాలని కోరటంతో ఈ గుర్తు ఎవరికీ లభ్యం కావాలి అన్న అంశాన్ని లాటరీ ద్వారా నిర్ణయించారు. జోధ్‌పూర్ రాజమాత కృష్ణా దేవిని ఈ లాటరీలో అదృష్టం వరించింది. ఆమెకు ఒంటె గుర్తు దక్కింది.

ఈ నియోజక వర్గంలో ఒక కొత్త కాంగ్రెసు అభ్యర్థి, తలిమ్మా నలుగురూ ఇండిపెండెంటులు పోటీ చేస్తున్నారు.

త్రివర్ణ పతాకం నియోగానికి ప్రధాని నిరాకరణ

కలకత్తా, ఫిబ్రవరి 7 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ ఇండియన్ విమానాశ్రయం నుంచి చరిత్రాత్మకమైన బ్రిగేడ్ మైదానానికి కప్పు లేని కారులో వెళుతూండగా కారు బానెట్‌పై జాతీయ త్రివర్ణ పతాకాన్ని వినియోగించుకోవడాన్ని నిరాకరించారు.

త్రివర్ణ పతాకం స్థానే పార్టీ పతాకాన్ని అనుచరులనేందని తమ వెంట ఉన్న కొత్త కాంగ్రెసు నాయకుడు శ్రీ సిద్ధార్థశంకర్ రేని శ్రీమతి గాంధి కోరారు.

అయితే పార్టీ పతాకం లభ్యం కాకపోవడం వల్ల శ్రీమతి గాంధి పద్దెనిమిది మైళ్లు ఏ పతాకంలేని కారులోనే ప్రయాణం చేశారు.

ఢిల్లీకి ప్రధాని రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బెంగాల్, అస్సాం, త్రిపురాలలో ఆరు రోజులు ఎన్నికల ప్రచార పర్యటనను పూర్తి చేసుకుని నేడిచ్చటికి తిరిగి వచ్చారు.

'శుష్క నినాదాలకు మోసపోరాదు'

కామరాజ్ హెచ్చరిక: ఇందిరా సోషలిజం 'నేతి బీర' వంటిదని విమర్శ

మద్రాసు, ఫిబ్రవరి 7 : తమిళనాడులో కొత్త కాంగ్రెసు, డి. ఎం. కె. కు తాకట్టు పెట్టబడినదని దీన్ని జట్టి అమిళనాడు పట్లగాని, ఈ రాష్ట్రం భవిష్యత్తు పట్లగాని ప్రధానమంత్రికి ఏమీ నష్టపోట్లు రాజకీయదని సంస్థా కాంగ్రెసు నాయకులు శ్రీ కె. కామరాజ్ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో చెప్పారు.

నిన్న శ్రీ కామరాజ్ నగరంలో పెక్కు చోట్ల ఏర్పాటుచేయబడిన బహిరంగసభలలో ప్రసంగించారు.

కొన్ని పార్లమెంటరీ సీట్ల కోసం తన స్వంతపార్టీని, రాష్ట్రాన్ని 'గంగలో' కలిపిన ఒక వ్యక్తి (శ్రీమతి గాంధి)ని ప్రజలు ఎలా నమ్మగలరని ఆయన ప్రశ్నించారు.

డి. ఎం. కె. ఫ్రంట్‌లోని పార్టీల మధ్య సీట్ల పంపకం దోరణి గుర్రపు పందాలవలె బహు విచిత్రంగా కనిపించినదని, ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్‌లో సర్దుబాట్లు అతి సులభంగా జరిగాయని కామరాజ్ పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని రక్షించాలన్న లక్ష్యం ఉన్నదని కాబట్టి తాము లక్ష్యాన్వేషణతో సమైక్యమైనామని అన్నారు. తమ ఫ్రంట్ రాష్ట్రీయ అవకాశవాదంతో కాక సిద్ధాంతాల కోసం నిలబడిందని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ కామరాజ్ ఇంకా ఇలా విమర్శించారు: "దేశం ఈనాడు క్లిష్టదశలో ఉంది. భారత స్వాతంత్ర్యానికి మూలాధారమైన ప్రజాస్వామ్యం ప్రమాదానికి గురయింది. అందు చేత ఈ క్లిష్ట సమయంలో ప్రజలు శుష్క నినాదాలకు మోసపోరాదు.

సోషలిజం పేరుతో కేంద్రంలో ప్రధాన మంత్రి, తమిళనాడులో డి. ఎం. కె అధికారాన్ని శాశ్వతంగా భుక్తం చేసుకోగోరుతున్నారు. క్రమశిక్షణ లోపించింది. నిజాయితీగలవారిని అభివృద్ధి నిరోధకులంటూ ప్రచారం చేస్తున్నారు.

నినదాల వల్ల సోషలిజం రాదు. పైగా అధికారదుర్వినియోగం వల్ల అసలే ప్రయోజనం ఉండదు.

సోషలిజం సాధనకు అనేక అడ్డంకులు ఎదురవుతున్నవని శ్రీమతి ఇందిరాగాంధి ఒక ప్రక్క చెబుతూ, మరొక ప్రక్క పెద్ద పారిశ్రామికవేత్తలకు కోట్లకొలది రూపాయలు విలువచేసే పరిశ్రమలకు లైసెన్సులు ఇస్తున్నది. ఈ పని కాంగ్రెసు చీలిపోయిన తరువాత మరీ ఎక్కువయింది' దీన్నిబట్టి ఇందిరాగాంధి సోషలిజం నినాదం ఎలాంటిదో ప్రజలు అర్థం చేసుకోవచ్చు.

ఉదయం 8-45 గం. ఆటతో ప్రారంభం



శుభాభినందనలు

ఇంటర్నేషనల్ ప్యాకేజింగ్ కంపెనీ

ప్రొద్దుటూరు [ఆంధ్రప్రదేశ్]

వారికన్న పదకుశలము యొక్క పార్శ్వనాథులు

శ్రీ జూటూరు రమణయ్య, శ్రీ జూటూరు కృష్ణమూర్తి (మేనేజింగ్ పార్టనర్లు)

శ్రీ ఎస్. ఎల్. పుల్లయ్య, శ్రీ ఎస్. సుబ్బారావు, శ్రీమతి జె. వెంకట రత్నమ్మ, శ్రీమతి ఎం. సుబ్బరత్నమ్మ, శ్రీమతి జె. లక్ష్మీ దేవమ్మలకున్ను

రఫియా ప్లాంట్

కెమికల్స్, ఫర్టిలైజర్సు, వ్యవసాయ పంటలకు వగైరాలకు ప్యాకింగు చేయుటకు

HDPE హెవీ డ్యూటీ పోచస్ [పాలిథిలిన్ ప్లాస్టిక్] సంచులు ఉత్పత్తి

ప్రారంభింపబడు శుభసమయమున

బ్రిమ్‌కో ప్లాస్టిక్ మెషినరీ కార్పొరేషన్

బొంబాయి, మద్రాసు, హైదరాబాద్, ఢిల్లీ, కాన్పూరు, కలకత్తా, అహమ్మదాబాద్

వారి శుభాకాంక్షలు

బ్రిమ్‌కో-మోడల్ BRSV-64 మీద హైడెన్సిటి పాలిథిలిన్ ఒరియంటెడ్ పేపు అల్లికం సంచులు ఉత్పత్తి చేయబడుచున్నది.

కాశ్మీర్ విషయం: భారత్‌పై పాక్ 'సమితి ధిక్కారారోపణ'

సమితి, ఫిబ్రవరి 7 : జమ్మూ, కాశ్మీర్‌ల విషయంలో సమితికి జోక్యం చేసుకొనే అధికారం లేదని భారత అనుటం ద్వారా అటు సమితిని యిటు అంతర్జాతీయ సమాజాన్ని కూడా ధిక్కరించినట్లు అయిందని పాకిస్తాన్ ఆరోపించింది.

పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ ఆగాషాహి మండలి అధ్యక్షునికి ఒక లేఖ వ్రాస్తూ, కాశ్మీర్‌లో భారత చర్యలు ఆ రాష్ట్ర ప్రజలు స్పృహ చెంది అనుచితమైన చర్యలకు దిగజారేటంత దారుణంగా వుంటున్నాయని పేర్కొన్నారు.

ఇటువంటి దారుణకాండ అవగా ఇటీవలి విమాన అపహరణ,యానకాండ లాంటిదేమో వన్న వైనం సమితిలో పాకిస్తాన్ ప్రతినిధి పేర్కొన లేదు.

తీవ్రమైన పరిణామాలను మండలి అధ్యక్షుని దృష్టికి తేవటమే ఈ లేఖ లక్ష్యం అన్నట్లుగా శ్రీ ఆగాషాహి పేర్కొన్నారు.

భారతదేశం జనవరి 28 న వ్రాసిన లేఖకు ఈ వేళ సమాధానంగా మాత్రమే మండలికి అందించబడ్డది.

కాశ్మీర్ విషయం భారతదేశం మండలినుంచి ఉపసంహరించుకొన్నా కూడా మండలి అటు తరువాత కాశ్మీర్, జమ్మూల సమస్యలపై చర్చకు మండలికి గల పరిధిని ధృవీకరించ్తూ ఒక తీర్మానం చేసిందన్న అంశాన్ని కూడా ఆయన అందులో పేర్కొన్నారు.

జంట నగరాలలో విద్యార్థి ప్రదర్శనల

లాహోర్‌లో విమానం ప్రేలి వేతపట్ల నిరసన

హైదరాబాద్, ఫిబ్రవరి 7 : లాహోర్‌ల భారతీయ విమానం ప్రేలుతకు నిరసనగా హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోని వివిధఉన్నత పాఠశాలల విద్యార్థులు నిన్న ప్రదర్శనలు జరిపారు.

విద్యార్థులు అట్టలు ధరించి నూరేగింపులు జరిపారు. అనంతరం పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ బొమ్మను తగులబెట్టారు.

పెక్కు విద్యాసంస్థలలో బహిరంగసభలు కూడా జరిగాయి. పాకిస్తానీ చర్యను విద్యార్థి నాయకులు గర్హించారు. ఏ త్యాగానికైనా సిద్ధం కాగలమని ప్రతిజ్ఞ చేస్తూ, దృఢ వైఖరిని అనుసరించవలసిందని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విమానాన్ని నుల్లించి, ప్రేల్చివేసిన దుండగులను అప్పగించవలసిందిగాను, నష్టపోయిన విమానానికి, దానిలో ఉన్న సామానులకు పరిహారం చెల్లించవలసిందిగాను పాకిస్తానును పత్రిడి చేయాలనికూడా వారు ప్రభుత్వాన్ని అర్థించారు.

విద్యార్థులు గతరాత్రి దగ్ధం గావించారు.

భారత ప్రభుత్వం మహించిన దృఢవైఖరిని అభినందించారు. వారు గావించిన పరాభవానికి తగువిధంగా గుణపాఠం చెపాలన్నారు. విమానాన్ని తరలించినవారిని అప్పగించవలసిందిగాను, తగు నష్టపరిహారం చెల్లించవలసిందిగాను పాకిస్తాన్‌ను కోరవలసిందిగా ప్రభుత్వాని అర్థించారు. అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యాన ప్రదర్శన జరిగింది.

విజయవాడలో యాహ్యాఖాన్ దిష్టిబొమ్మ దగ్ధం

విజయవాడ, ఫిబ్రవరి 7 : లాహోర్‌లో భారత వైమానికనౌక విమానాన్ని తగులబెట్టినందుకు నిరసనగా పాక్ అధ్యక్షుడ యాహ్యాఖాన్ దిష్టిబొమ్మను విజయవాడ

కాంగ్రెసుంరడుకు మహాత్ముడు చేసినసూచన: ప్రధానివిముఖత

కలకత్తా, ఫిబ్రవరి 7 : కాంగ్రెసుపార్టీ లక్ష్యం నెరవేరింది కనుక అది కొనసాగరాదనీ, దానిని రద్దు చేయాలనీ మహాత్మా గాంధి ఒకప్పుడు వ్యక్తం చేసిన అభిప్రాయంతో తాము ఏకీభవించజాలమని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ ప్రెస్ క్లబ్ సమావేశంలో తెలిపారు.

"ఒక పార్టీని రద్దు చేశారే అనుకుందాం. అప్పుడు మరొక పార్టీ ఏర్పడుతుంది అని ఆమె వ్యాఖ్యానించారు.

"నేను గాంధిజీ అనుయాయిని. దాని అర్థం ఆయన చెప్పిన ప్రతి మాటనూ మేము అనుసరిస్తామని కాదు. నాకూ సొంత అభిప్రాయాలంటూ ఉన్నాయి అని కూడా శ్రీమతి గాంధి అన్నారు.

"మహాత్ముడు ఆ సందర్భం చేసినప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు ఎంతగానో మారిపోయాయి. మనం భవిష్యత్తు దృష్టిలో ఉంచుకోవాలి. మహాత్ముడు ఈనాడు జీవించి ఉంటే, ఆయనకూడా ఈ యాత్రాన్నే అనుసరించి ఉండేవారని నా అభిప్రాయం అని ఆమె వివరించారు.

మహాత్మాగాంధి వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని పత్రికా విలేకరులు జ్ఞాపకం చేయగా శ్రీమతి గాంధి ఈ వ్యాఖ్యలు చేశారు.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226